


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 102 వెల : 4 గురువారం 27 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల
# నిషేధానికి సిట్

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

/హైదరాబాద్,మార్చి26: బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెం బ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేధం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

వివరాలు 2లో

# పంబన్ బ్రిడ్జికి త్వరలో మోడీ ప్రారంభోత్సవం



/చెన్నై,మార్చి 26: తమిళ నాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం తో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్ తో ప్రజ లను, ప్రదేశాలను అనుసంధాని స్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవ ల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళ నాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయ న తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యే క గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

● స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు ● మీడియాతో విపక్షనేత రాహుల్



న్యూఢిల్లీ,మార్చి 26: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపిం చారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడే ందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించి నప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు

వివరాలు 2లో



# భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు
- శిథిలాలు తొలగిస్తే.. మృతేల సంఖ్యపై స్పష్టత
- నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన

భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 26: భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.

వివరాలు 2లో

# అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

- కేటీఆర్ వర్సెస్ భట్టి
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్



హైదరాబాద్,మార్చి26: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్

వివరాలు 2లో



# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
- గత బిఆర్ఎస్ భుత్వం లాగా వ్యవహరించడం లేదు
- శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,మార్చి26:శాంతి భద్రతల విషయం లో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశా రు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు

వివరాలు 2లో

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,మార్చి26: రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబో తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువు లను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుదుతున్నట్లు

వివరాలు 2లో

## అసెంబ్లీలో ప్రతిపక్షం
# గొంతు నొక్కుస్తున్నారు

- సభా నిబంధనలకు విరుద్ధంగా సిఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు
- అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు



/హైదరాబాద్,మార్చి26: పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజా స్వామ్యానికి విరుద్దం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమం టే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకు ండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లా డిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుం టే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడంలేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీ సేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## ఉప్పల్ స్టేడియానికి ప్రత్యేక బస్సులు

**- క్రికెట్ లవర్స్‌కు ఆర్టీసి శుభవార్త**

/హైదరాబాద్,మార్చి26: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ప్రారంభమై.. మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగుతున్న క్రమంలో ఉప్పల్ స్టేడియంలో కూడా పలు మ్యాచ్‌లు నడుస్తు న్నాయి. ఇప్పటికే ఓ మ్యాచ్ పూర్తయ్యింది. మరిన్ని మ్యాచ్‌లు నడవబోతున్నాయి. ఈ క్రమంలో తమ అభిమాన జట్లకు సపోర్ట్ చేస్తూ.. ఫ్యాన్స్ స్టేడియంలో సందడి చేస్తున్నారు. అలా స్టేడియంకు వెళ్లే ఫ్యాన్స్ కోసం ఆర్టీసి శుభవార్త అందించింది. ఐపిఎల్‌కి వచ్చే ఫ్యాన్స్‌కి ఇబ్బందులు కలుగకుండా గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్‌కు ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు- ప్రకటించింది. గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి 60 ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేయనున్నారు. ఉప్పల్‌లో ఐపిఎల్ మ్యాచులు జరిగే తేదీల్లో అంటే మార్చి 27, ఏప్రిల్ 6, ఏప్రిల్ 12, ఏప్రిల్ 23, మే 5, మే10, మే 20, మే 21 తేదీల్లో ఈ బస్సులు అందుబాటు-లో ఉండనున్నాయి.

## అసెంబ్లీలో ఆసక్తిగా మారిన కూనంనేని వ్యాఖ్యలు

- టూరిజంను అభివృద్ధి చేయాలని

**ప్రభుత్వానికి సూచన**

/హైదరాబాద్,మార్చి26: తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో చర్చకు దారితీశాయి. ఆయన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి చేసిన వ్యాఖ్యలు విపరీతంగా ఆకర్షించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 'ఏ ఇజం లేదు.. టూరిజమే ముఖ్యం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో కోపాన్ని కలిగించినప్పటికీ.. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే.. ఖర్చు లేనిది ఏదైనా ఉంది అంటే అది టూరిజమే అని అన్నారు. తెలంగాణలో పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూనంనేని మరిన్ని సూచనలు చేశారు. ఆయన ప్రతిపాదించిన వాటిలో నేలకొండపల్లి, పాపికొండలు, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలని.. ఈ ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా మార్చాలని కోరారు. తెలంగాణలో పర్యా టక రంగం పెరిగితే.. ఆర్థిక వృద్ధి కూడా పెరిగిపోతుందని ఆయన వివరించారు.

# బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

(మొదటి పేజీ తరువాయి)

చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతు న్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతు న్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

# భూభారతిపై వాడీవేడి చర్చ

- భూభారతి కాదు..భూహారతి అన్న పల్లా
- ధరణి పేరుతో బిఆర్ఎస్ దగా చేసింది
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్



హైదరాబాద్,మార్చి26: తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నా యంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు. వాళ్లకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని పొంగులేటి చెప్పారు. ధరణి పోర్టల్ పై ప్రజలు తీర్పు ఇచ్చారు.. మా సభ్యులే కాదు.. మీ వైపు ఉన్న సభ్యులు కూడా ఇబ్బంది పడ్డారు.. ధరణిలో ఏర్పడిన సమస్యలతో తమ భూముల సమస్యలు పరిష్కారం కోసం నా దగ్గరికి పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నారు వెల్లడించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూ భారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం.. బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు.

# అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లా డాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు-ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.

# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

(మొదటి పేజీ తరువాయి)



రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం ఒక వరంకరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్‌లిఅధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**



**కరీంనగర్, మార్చ్ 26** కరీంనగర్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుద్యోగ యువతి యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ కనీ విని ఎరుగని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని యువతీ యువకులందరికీ మేలు కలిగే విధంగా దాదాపు 6000 కోట్ల రూపాయలు కేటాయించి రాజీవ్ యువ వికాసం రూపొందించారని ఆయన తెలియజేశారు. గత టిఆర్ఎస్ పాలనలో ఎస్సీ ఎస్టి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారని, అదేవిధంగా అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మీసేవ కేంద్రాల ద్వారా ఈ పథకానికి దరఖాస్తులు తీసుకుంటున్నారని ఏప్రిల్ 5 చివరి తేదీ అని ఆయన తెలియజేశారు. 50 వేల నుండి 4 లక్షల వరకు రుణాలు ఇస్తారని స్కీమును బట్టి 60% నుండి 90% వరకు సబ్సిడీ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎన్.డి.ఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నీటి సంఘాలు



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** నీటి సంఘాల ప్రతినిధులకు పది లక్షల రూపాయల ఎస్టిమేట్ వరకు నామినేషన్ల పై పనులు చేసుకొనుటకు అనుమతి ఇచ్చిన ఎన్.డి.ఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల క్రింద ఉన్న సాగునీటి సంఘాల ప్రతినిధులు నామినేషన్లపై పనులు చేసుకొనుటకు గతంలో ఉన్న రు.5లక్షల రూపాయల పరిమితిని రు.10 లక్షల వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు,నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఎన్.డి.ఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళవెంకట గోపాల కృష్ణారావు పూర్తి వివరాలతో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి వర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 49 వేల మంది రైతు ప్రతినిధులకు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులుగా 6వేల మందిని సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులుగా,245 మందిని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లుగా, 56 మందిని ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ లుగా రైతులకు సేవ చేసే అవకాశం కల్పించారని, మొట్టమొదటిగా 2007 లో జి.ఓ.ఎం.ఎస్ నెం.46 ద్వారా సాగునీటి సంఘాల ప్రతినిధులు రు.5 లక్షల రూపాయల ఎస్టిమేట్ వరకు పనిచేయుటకు అవకాశం కల్పించగా,ప్రస్తుతం ఎన్.డి.ఏ ప్రభుత్వం సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తి మేరకు ఈ పరిమితిని రు.10 లక్షల రూపాయల వరకు పెంచుతూ జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ద్వారా ఉత్తర్వులు జారీచేయటం హర్షణీయమని 'ఆళ్ళ' తెలిపారు. ఈ ఉత్తరువుల ద్వారా సాగునీటి సంఘాల ప్రతినిధులు వివిధ ప్రాజెక్టుల్లో కాలువలు పూడికతీత, కట్టలు బలపరచటం,రివిట్మెంట్, షట్టర్లు, గేట్ల మరమ్మత్తులు,జీప్ ట్రాక్ ల నిర్మాణం తదితర చిన్న పనులు చేసుకొని కాలువల నీటి నిర్వహణ సామర్ధ్యాన్ని పెంచుకొనుటకు అవకాశం ఏర్పడిందని,ఆయకట్టుదారులకు ఎంతో ఉపయోగకరమైన ఈ మెమో జారీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు,రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడుకు మరియు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ట్రైకార్ రుణాలు 219 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలి.

## గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్



**మహేశ్వరం:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది లబ్ధిదారులకు బకాయి పడ్డ ట్రైకార్ రుణాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఐ ఎస్ సదన్ సంతోష్ నగర్ సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు...తెలంగాణ గిరిజన సమాఖ్య, , తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం, తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా రంగారెడ్డి జిల్లాలు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు...ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య సీనియర్ నాయకులు ఆర్.శంకర్ నాయక్ తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం బి. రఘు గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడావత్ బాలు నాయక్, గిరిజన సంఘం సౌత్ జిల్లా అధ్యక్షులు వి.రామ్ కుమార్ నాయక్ ,రంగారెడ్డి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు మూడావత్ గోపి నాయక్, గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివప్రచండ , గిరిజన సమాఖ్య గిరిజన సంఘం నేతలు రూప్ సింగ్ నాయక్, కిషన్ నాయక్, కృష్ణ నాయక్, శీను నాయక్, కమ్లి బాయి, మహేష్ నాయక్, పంతు నాయక్, రాజు నాయక్ లు మరియు మహిళా నేతలు పాల్గొని ప్రసంగించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించింది కానీ గత రాష్ట్ర ప్రభుత్వం పరికార సంస్థల ద్వారా 30 వేల మంది గిరిజన యువతి యువకులకు రుణాలు మంజూరు చేసింది చెక్కులు సైతం సిద్ధం చేసి లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాల్సి ఉంది.. ప్రభుత్వం వచ్చి ఇన్ని నెలలైనా నిధులు విడుదల కాలేదు... నిధులను విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇస్తూ నిధులను విడుదల చేయకుండానే రాజీవ్ యువ వికాసం పేరుతో బకాయి పడ్డ రుణాలను పూర్తిగా రద్దు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది... గిరిజన లబ్ధిదారులకు ఇవ్వాల్సిన 219 కోట్ల రూపాయల తక్షణం విడుదల చేయాలని గిరిజన సంఘాల జేఏసీ పక్షాన డిమాండ్ చేశారు....కొత్తగా రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకోవాలని హడావిడిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ...గత ప్రభుత్వ హయంలో రెండు మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో లక్షలాది మంది రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు .

2019,2020,2021 సంవత్సరాల్లో స్వీకరించిన ట్రైకార్ దరఖాస్తులను పరిశీలించి ఒక్కో కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయి.. గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించి మంజూరైన లిస్టు తో పాటు 219 కోట్ల రూపాయలు చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా సంతోషంగా ఎదురుచూస్తున్నారు...ట్రైకార్తో పాటు ఎస్సీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో సైతం వేలాదిమంది లబ్ధిదారులు శాంక్షన్ లిస్టు చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపబడ్డాయి ...కోట్లాది రూపాయల బకాయిలను విడుదల చేయకుండా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో శాంక్షన్ అయినా లోన్ల లబ్ధిదారులు తీవ్ర ఆందోళన కలుగుతుంది... వీరందరూ రాజీవ్ యువ వికాస పథకంలో రుణాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి కూడా తీవ్ర ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం అవకాశం ఉన్నది... ఎందుకంటే ఋణం తీసుకోకపోయినా గతంలోరుణాలను పూర్తిగా రద్దు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం సాంక్షన్ అయినట్టుగా లిస్టు ఒకసారి ఆన్లైన్లో దరఖాస్తు అయిన తర్వాత తిరిగి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అది రిజెక్ట్ అవుతుంది... దీనితో వేలాదిమంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారే అవకాశం ఉన్నది...కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏదైతే బకాయి పడ్డ ?219 కోట్ల రూపాయలు ట్రైకార్డ్ లోన్లను వెంటనే మంజూరు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... లేనిపక్షంలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వాళ్లతోటి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం సంక్షేమం బోర్డు ముట్టడి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ... ప్రభుత్వం వెంటనే స్పందించాలి గిరిజన ప్రజలను సహకరించి వాళ్లకు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నవోదయలో సీటు సాధించిన కన్నే.రతన్ కుమార్(టిల్లు)



**విస్సన్నపేట :న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల కేంద్రంలోని ఇందిరానగర్ కు చెందిన కన్నె.అజయ్,బేబీ ల ఏకైక కుమారుడు కన్నే.రతన్ కుమార్ (టిల్లు)నవోదయకి 6వ తరగతిలో చేరేందుకు అర్హత సాధించి 6 మంది విద్యార్థులలో ప్రథమ వరుసలో మూడవ స్థానంలో అర్హత సాధించి తల్లి దండ్రులకు ఖ్యాతిని సంపాదించిన ఈ చిన్నారికి విస్సన్నపేట మండలములోని ప్రముఖులు వివిధ మాధ్యాల ద్వారా ప్రశంసలతో శుభాకాంక్షలు తెలియచేసి చదువులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించడం జరిగింది.

# దమ్మలపాటి సూర్యనారాయణ కి అంజలి

## ఘటించిన ఎంఎల్ఏ కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజకవర్గంలోనివిస్సన్నపేట మండలము తాతకుంట్ల గ్రామములో ఇటీవల మరణించిన తాతకుంట్ల మాజీ సొసైటీ ప్రెసిడెంట్ మాజీ పాలకేంద్రం ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దమ్మలపాటి సూర్యనారాయణ గారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన గౌరవ శాసన సభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు గారు.అనంతరం కుటుంబానికి ధైర్యం చెబుతూ పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభం.



**తలకొండపల్లి 1 వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులులికాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యంఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాలకు మహోర్ధశకాంగ్రెస్ నాయకులు 5లక్షల ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో తలకొండపల్లి మండల కేంద్రంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన**

**తలకొండపల్లి:** కల్వకుర్తి ఎమ్మె ల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట చేస్తుందని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీపీసీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైసయ్య కుమారి ఆంజనేయులు పెరుమాండ్ల సురేష్ మహేష్ జంగయ్య పవన్ బాబయ్య పాల్గొన్నార

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా౦ కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. .నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. రానున్న రోజులలో నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# జడ్పీటీసి ఖాళీల భర్తీ తరవాతే ఎన్నిక

**అమరావతి,మార్చి26:** ఉమ్మడి కడప జిల్లా.. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నిక వివాదం ఇప్పుడు హైకోర్టు వరకు చేరింది.. జడ్పీ ఛైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలంటూ గోపవరం జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ నెల 27న జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీగా ఉన్న 2 స్థానాలకు ఎన్నికలు జరపకుండా ఛైర్మన్ ఎన్నిక జరపడం వల్ల తాను నష్టపోతున్నట్లు- అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికలలో పోటీ- చేయనున్నానని.. ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల తనకు నష్టం జరుగుతున్నట్లు- ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా, జడ్పీ ఛైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వడంపై ఆయన సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. జడ్పీ ఛైర్మన్ ఎన్నికపై ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ ను వాయిదా వేయాలని అందులో పేర్కొన్నారు. టీ-డీపీ జడ్పీ ఛైర్మన్ రేస్ లో లేదని అంటూనే మరో ప్రక్క టీ-డీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడంపై మరోమారు ఉత్కంఠ నెలకొంది. అయితే, టీడీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరగనుంది..

## కొడాలి నానికి అస్వస్థత..ఆస్పత్రిలో చేరిక

**హైదరాబాద్,మార్చి26:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారట.. హైదరాబాద్‌లో ఉన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు.. ఛాతిలో నొప్పిరావడంతో.. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు.. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారని చెబుతున్నారు ఏఐజీ వైద్యులు.. కాగా, గతంలో గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నానిఇబ్బంది పడ్డారు.. దీంతో, ఇప్పుడు గ్యాస్ట్రిక్ సమస్యయేనా..? లేక మళ్లీ గుండెకు సంబంధించిన ఏదైనా ఇబ్బంది జరిగిందా? అనేది తేల్చేందుకు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

## మండుటెండలతో అధిక వాడకం - విద్యుత్ అధికారుల అప్రమత్తం

**అమరావతి,మార్చి26:** మంచినీటురు, విద్యుత్ సరఫరా విషయంలో సిఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అయితే ఇప్పటికేసమస్యలు ముంచుకొస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. సదరన్ డిస్కం పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉత్తరాది గాలులతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు వాతావరణం బాగా వేడెక్కింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడాని కే భయపడుతున్నారు.

# వంగవీటి రాధా సొంత పార్టీ త్వరలో

**విజయవాడ :**వంగవీటి ఈ పేరులోనే వైబ్రేషన్ ఉంది. వంగవీటి అన్న నాలుగు అక్షరాలు ఒక బలమైన సామాజిక వర్గానికి మంత్రాక్షరాలు. అంతే కాదు బడుగు బలహీన వర్గావారికి ఆరాధ్యుడిగా ఎదిగిన వంగవీటి రంగా అంటే అంతా అభిమానం చూపిస్తారు. వంగవీటి రంగా నేపథ్యం అంతా విజయవాడ చుట్టూనే తిరిగినా ఆయన పేరు ఎనభై దశకంలో ఉమ్మడి ఏపీని షేక్ చేసి పారేసింది.ఆయన ఒకే ఒకసారి అది కూడా 1985లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే అయ్యారు విజయవాడ తూర్పు నుంచి ఆయన బంపర్ మెజారిటీతో ఆ రోజులలో గెలిచారు. ఆయన గెలిచినప్పుడు ఏపీలో టీడీపీ అధికారంలో ఉంది. ఇక వంగవీటి రంగా ప్రతిపక్ష నాయకుడిగా తన రాజకీయ పోరాటాన్ని పీక్స్ కి తీసుకుని వెళ్ళారు. అప్పటికే ఒక దశాబ్దం ముందు ఉన్న రాజకీయ సామాజిక వర్గ పరిస్థితుల నేపథ్యంలో రంగా రాజకీయ అనుసరించిన పంథా ఆయనను బడుగులకు మరింత చేరువ చేసింది.అంతే కాదు రంగా చుట్టూ ఒక బలమైన సామాజిక వర్గం తన ఆశలను అల్లుకుంది. ఈ నేపథ్యంలో ఏ నేతకూ రాని క్రేజ్ రంగాకు వచ్చింది. రంగా ఇంతా చేసి మూడున్నరేళ్ళు మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. కానీ ఆయన సృష్టించిన రాజకీయ ప్రకంపనలు ఈ రోజుకీ కోస్తాను అలా తాకుతూనే ఉన్నాయి.రంగా పేరు చెప్పుకుని ఈ రోజుకీ ఎంతో మంది నేతలు ఎదిగిన తీరు అంతా గమనిస్తున్నదే. అయితే రంగా ఏకైక కుమారుడు అయిన వంగవీటి రాధాకు మాత్రం తండ్రి రాజకీయ సిరి దక్కలేదు. ఆయన తండ్రి మాదిరిగానే పేదల కోసం తపిస్తూ ఉంటారు. ఆయనకు కూడా ఎనలేని ఫాలోయింగ్ ఉంది. యూత్ లో విపరీతమైన క్రేజ్ ఉంది.అయినా రాధా రాజకీయంగా మాత్రం అనుకున్న స్థాయిలో అభివృద్ధి సాధించలేకపోయారు రాధాకృష్ణ తన తండ్రి మాదిరిగానే 2004లో మొదటిసారి విజయవాడ తూర్పు నుంచి గెలిచారు.



ఆనాడు ఏపీలో వైఎస్సార్ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 2009 నాటికి రాధా కాంగ్రెస్ లో ఉండి ఉంటే కచ్చితంగా మంత్రి అయ్యేవారు. ఆ మీదట ఆయన రాజకీయం వేరేగా ఉండేది అన్న భావన కూడా ఉంది.కానీ రాధ ప్రజారాజ్యంలో చేరిపోయారు. అలా 2009లో పోటీ చేసి ఓటమి తెచ్చుకున్నారు. పోనీ ప్రజారాజ్యంలో కొనసాగి ఉండినా ఆ తరువాత కాంగ్రెస్ లో చేరి ఏదో రకంగా రాజకీయంగా ముందుకు సాగేవారు. కానీ అలా కాకుండా వైసీపీని ఆశ్రయించారు. 2014లో వైసీపీలో చేరి పోటీ చేస్తే మరోసారి ఓటమి వరించింది.ఇక 2019లో ఆయన కోరుకున్న విజయవాడ సెంట్రల్ సీటు వైసీపీలో దక్కలేదు. దాంతో ఆయన టీడీపీలో జంప్ చేశారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అధికారం కోల్పోయింది. దాంతో అయిదేళ్ళ పాటు రాధా విపక్షంలో ఉండాల్సి వచ్చింది.ఇక 2024 ఎన్నికల్లో రాధాకి కచ్చితంగా పోటీ చేసేందుకు చాన్స్ వస్తుందని అంతా అనుకున్నారు. ఆయన కోరిన మాదిరిగా విజయవాడ సెంట్రల్ నుంచి సీటు దక్కించుకుని గెలిచి వస్తారని అభిమానులు అయితే పెద్ద ఆశలే పెట్టుకున్నారు. కానీ చివరికి జరిగింది వేరు. రాధాకు టికెట్ ఇవ్వలేదు. అక్కడ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యేగా ఉన్న బోండా ఉమాకు టికెట్ ఇచ్చారు.ఆనాడు రంగాకు ఎమ్మెల్సీ ఇస్తామని ప్రామిస్ చేశారని ప్రచారం సాగింది. ఇక కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చి దగ్గరగా పది నెలలు కావస్తోంది. ఇప్పటికి ఏడు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయితే అందులో నాలుగు టీడీపీ తీసుకుంది. ఇందులో ఏ ఒక్కటీ కూడా రాధాకు ఇవ్వలేదని అభిమానులు భావిస్తున్నారు.దాంతో వారు రగిలిపోతున్నారు. మరో వైపు చూస్తే జనసేన నుంచి ఇద్దరికి ఎమ్మెల్సీలు దక్కాయి. కాపులకు కోటా నింపాల్సి వస్తే కనుక అది జనసేన నుంచి తీసుకుంటున్నారు. గతంలో హరి ప్రసాద్, ప్రస్తుతం నాగబాబుకు ఎమ్మెల్సీలు ఆ సామాజిక వర్గం నుంచి ఎంపిక చేశారు కాబట్టి టీడీపీ నుంచి అదే సామాజిక వర్గానికి ఇవ్వకూడదని ఏదో రూల్స్ పెట్టుకున్నట్లుగా ఉందని అంటున్నారు. దాంతో రాధా లాంటి వారికి అన్యాయం జరుగుతోంది అని అంటున్నారు.దీంతో ఇపుడు రాధా అభిమానులు అనుచరులు రగిలిపోతున్నారు. పార్టీలు మారితే రాధాకు కాకుండా ఆయా పార్టీలకే ప్రయోజనం చేకూరింది తప్ప రాధాకు ఏమీ ఉపయోగం లేదని అంటున్నారు. ఈ క్రమంలో రాధానే సొంతంగా పార్టీ పెడితే ఎలా ఉంటుంది అన్న అలోచన వస్తోంది.మరీ ముఖ్యంగా రాధాని పార్టీ పెట్టమని టీడీపీలోని కాపులే వత్తిడి తెస్తున్నారు అని అంటున్నారు. ఎందుకంటే జనసేనను చూసుకుని టీడీపీలోని కాపులను పక్కన పెడుతున్నారన్న భావన వారిలో నానాటికీ పెరిగిపోతోంది. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ టికెట్ల నుంచి మంత్రి పదవులు నామినేటెడ్ పదవులు ఇలా చాలా వాటి విషయంలో టీడీపీలోని కాపులకు తీరని అన్యయాం జరుగుతోంది అని అంటున్నారు.దాంతో సొంతంగా రాధావే పార్టీ పెడితే ఎలా ఉంటుంది అని సీరియస్ గానే ఆలోచిస్తున్నారుట. ఏపీలో కాపులకు ఆరాధ్య దైవం వంగవీటి రంగా. ఆయన కుమారుడు పార్టీ పెడితే దాని ప్రభావం కచ్చితంగా ఉంటుందని అంటున్నారు.రాధా పార్టీ నిలుస్తారు అని అంటున్నారు.

# సికింద్రాబాద్, కాచిగూడ నుంచి వెళ్లే పలు రైళ్లు పొడిగింపు



**తమిళనాడు :**వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుందీ సీజన్‌లో.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.దక్షిణ రైల్వే అధికారులు కూడా రంగంలోకి దిగారు. తమిళనాడులోని పలు ప్రాంతాలకు నడిపిస్తోన్న ప్రత్యేక రైళ్లను పొడిగించారు. ఇదివరకే ప్రకటించిన చర్లపల్లి- కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లకు ఇవి అదనం. మొత్తం 26 ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఏప్రిల్ 2వ తేదీన తొలి రైలు పట్టాలెక్కనుంది.ఏప్రిల్ 2 నుంచి జూన్ 25వ తేదీ వరకు ప్రతి బుధవారం రాత్రి 9:50 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయలుదేరే నంబర్ 07230 ప్రత్యేక రైలు రెండో రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కన్యాకుమారికి చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో ఏప్రిల్ 4వ తేదీ నుంచి జూన్ 23వ తేదీ వరకు ప్రతి శు క్రవారం తెల్లవారు జామున 5:15 నిమిషాలకు కన్యాకుమారి నుంచి బయలుదేరే నంబర్ 07229 ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 11:40 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది.నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, తిరుత్తణి, కాట్పాడి, తిరువణ్ణామలై, విల్లుపురం, తిరుప్పడిరిపులియూర్, చిదంబరం, మైలాడుథురై, కుంభకోణం, తంజావూరు, తిరుచిరాపల్లి, దిండగల్, కొడైకెనాల్ రోడ్, మధురై, విరుధునగర్, సత్తూరు, కోవిల్‌పట్టి, తిరునెల్వేలి, వల్లియూర్, నాగర్‌కోయిల్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.ఇప్పుడు తాజాగా తమిళనాడుకు రాకపోకలు సాగిస్తోన్న ప్రత్యేక రైళ్లను పొడిగించారు దక్షిణ మధ్య రైల్వే అధికారులు. నంబర్ 07191 కాచిగూడ-మధురై ఏప్రిల్ 7వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు పొడిగించారు. 07192 మధురై- కాచిగూడ ఏప్రిల్ 9 నుంచి మే 7వ తేదీ వరకు పొడిగి ంచారు.అలాగే.. 07189 నాందెడ్- ఈరోడ్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 4 నుంచి మే 2 వరకు, 07190 ఈరోడ్- నాందెడ్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6 నుంచి మే 4 వరకు, 07435 కాచిగూడ- నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 4 నుంచి మే 2 వరకు, 07436 నాగర్ కోయిల్- కాచిగూడ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6 నుంచి మే 4 వరకు, 07601 సికింద్రాబాద్- విల్లుపురం ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 3 నుంచి మే 1 వరకు, విల్లుపురం- సికింద్రాబాద్ ఏప్రిల్ 4 నుంచి మే 2వ తేదీ వరకు పొడిగించారు.

# తెలంగాణకు మేజర్ బూస్ట్ : చైనా ఈవీ కార్ల తయారీకి గ్రీన్ సిగ్నల్

**చైనా:** పారిశ్రామికరంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించినట్టే. చైనాకు చెందిన దిగ్గజ ఆటోమోటివ్ సంస్థ.. బీవైడీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించింది. ఆ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది.ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసే సంస్థ బీవైడీ. హైదరాబాద్ సమీపంలో వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను నెలకొల్పడానికి సన్నాహాలు మొదలు పెట్టనుంది. ఆ సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం మధ్య కొంతకాలంగా కొనసాగుతూ వస్తోన్న చర్చలు కొలిక్కి వచ్చాయి. భూ కేటాయింపులు సహా అన్ని రకాలుగా ఆ సంస్థకు రాయితీలను ఇవ్వడానికి ప్రభుత్వం సూచనప్రాయంగా నిర్ణయించింది.ఈ యూనిట్ కోసం హైదరాబాద్ పరిసరాల్లో మూడు ప్రాంతాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మూడింట్లో ఎక్కడ తమ ఈవీ వాహనాలు, కార్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పితే బాగుంటుందనే విషయం మీద బీవైడీ ప్రతినిధులు చర్చలు సాగిస్తోన్నారు.ఈ మూడింట్లో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్న తరువాత ప్రభుత్వంతో అధికారిక ఒప్పందం కుదుర్చుకోవాలని బీవైడీ ప్రతినిధులు భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ప్రధానంగా కనెక్టివిటీ గురించి ఆ సంస్థ యాజమాన్యం సమాలోచనలు చేస్తోంది. ఎయిర్, రోడ్, రైలు కనెక్టివిటీ సులభతరంగా ఉండాలని భావిస్తోంది.ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే- దేశంలో ఎలక్ట్రిక్ వాహన తయారీ రంగంలో అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహాలు అక్కర్లేదు. ఇది- తెలంగాణ దశ- దిశను మార్చుతుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. రాష్ట్ర పారిశ్రామిక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని అంచనా వేస్తోన్నారు.బీవైడీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్ హైదరాబాద్‌లో ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల లభించడం ఖాయమౌతుంది. దీనికి అనుబంధంగా పలు పరిశ్రమలు ఏర్పాటవుతాయి. ఉపాధి అవకాశాలు మరింత విస్తృతమౌతాయి. అటు రియల్ ఎస్టేట్ రంగానికి కూడా ఊతమిచ్చినట్టవుతుంది.ప్రస్తుతం దేశంలో ఎక్కడ కూడా బీవైడీ ఈవీ వాహనాల తయారీ యూనిట్లు లేవు. ఈ కార్లను కొనుగోలు చేయాలంటే చైనా నుంచి భారత్‌కు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దేశీయ మార్కెట్‌లో వాటిని విక్రయిస్తోంది. దిగుమతి పన్నుల వల్ల చైనాతో పోల్చుకుంటే బీవైడీ వాహనాల ధర భారత్‌లో అధికంగా ఉంటోంది.అలాంటిది- ఇక్కడే తయారీ ప్లాంట్‌ను నెలకొల్పడం వల్ల వాటి ధరలు భారీగా తగ్గుతాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తోన్నాయి. అదే సమయంలో- ఆసియా దేశాల్లో తమ వాహనాలను విక్రయించుకోవడానికి కూడా బీవైడీ సంస్థ హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా చేసుకునే అవకాశాలు లేకపోలేదు.మరోవంక- అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లాకు పోటీగా చైనా బీవైడీ కార్లు తయారవుతాయని అంటున్నారు. చైనా, యూరోపియన్ మార్కెట్‌లో టెస్లా కార్ల అమ్మకాలపై బీవైడీ ప్రభావం చూపుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 400 కిలోమీటర్ల వరకు బీవైడీ కారు ప్రయాణించగలదు. నుంచి ఎనిమిది నిమిషాలే.

# అమెరికాలో మరో 'జయ్'కేతనం.. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్



**అమెరికా:**అక్షరాలా అరకోటి.. అమెరికాలో భారత సంతతి జనాభా ఇది. వీరేకాక భారతీయ మూలాలున్న వారు లెక్కలేనంత మంది.. వీరిలో ఉన్నత హోదాల్లో ఉన్నవారూ చాలమంది.. అగ్ర రాజ్యం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ నుంచి ప్రసిద్ధ వ్యోమగామి సునీతా విలియమ్స్ వరకు.. భారతీయులు రాణించని రంగం అంటూ అమెరికాలో లేదు. టెక్ ప్రపంచాన్ని శాసించే గూగుల్ అధిపతి సుందర్ పిచయ్.. ట్రంప్ చేపట్టిన అధికార వ్యవస్థ ప్రక్షాళన డోజ్ లో వివేక్ రామస్వామి వరకు.. అగ్రరాజ్యంలో భారతీయుల హవా మామూలుగా లేదు.తాజాగా అమెరికాలో భారత సంతతి వ్యక్తి మరో ఉన్నత పదవి పొందారు. అగ్రరాజ్యంలో బాగా డిమాండ్ ఉండేది హెల్త్ కేర్ రంగం. ఇప్పుడు భారత మూలాలున్న జయ్ భట్టాచార్యకు ఈ రంగంలో ఉన్నత పదవి దక్కింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్‌గా భట్టాచార్య ఎన్నికైనట్లు యూఎస్ సెనెట్ ధ్రువీకరించింది.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్)కు తదుపరి డైరెక్టర్ గా జయ్ భట్టాచార్య వ్యవహరించనున్నారు. ఇది వైద్య పరిశోధనలను పర్యవేక్షించే సంస్థ. ఇప్పటికే నవంబరులోనే ట్రంప్ ప్రకటన చేశారు.

ట్రంప్ ప్రకటనపై భట్టాచార్య స్పందించారు. తనను తదుపరి ఎన్ఐహెచ్ డైరెక్టర్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమెరికన్ శాస్త్రీయ సంస్థలను సంస్కరించి దేశాన్ని మళ్లీ ఆరోగ్యంగా మారుస్తామని ప్రకటించారు.భట్టాచార్య 1968లో కోల్ కతాలో జన్మించారు. 1997లో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ లో డాక్టరేట్ పొందారు. మూడేళ్ల తర్వాత అక్కడే ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ అందుకున్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో హెల్త్ పాలసీ ప్రొఫెసర్, నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ రీసెర్చ్ లో రీసెర్చ్ అసోసియేట్ గా విధులు నిర్వహించారు.అమెరికాను కుదిపేసిన కొవిడ్ సమయంలో అప్పటి బైడెన్ ప్రభుత్వ విధానాలపై బహిరంగంగా విమర్శలు చేశారు. ఇద్దరు విద్యావేత్తలతో కలిసి గ్రేట్ బారింగ్టన్ డిక్లరేషన్ ను ప్రచురించారు.ట్రంప్ ప్రభుత్వంలో 71 ఏళ్ల రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్.. ఆరోగ్య మంత్రిగా ఉన్నారు. ఈయన మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ వారసుడు. కొవిడ్ వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన రాబర్ట్ తో కలిసి జయ్ భట్టాచార్య పనిచేయాల్సి ఉంటుంది.

# తలసరి ఆదాయంలో ఆసక్తికర విషయాలు

**శ్రీకాకుళం:**ఏపీలో జిల్లాల్లో తలసరి ఆదాయం, స్థూల ఉత్పత్తిలో వృద్ధి కనిపిస్తుంది! అమరావతిలో జరిగిన కలెక్టర్ల తొలిరోజు సదస్సులో జిల్లాల ప్రగతి గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. ఈ సందర్భంగా... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏయే జిల్లాలో తలసరి ఆదాయం ఎలా ఉందనే విషయాలు వెల్లడించింది. ఇందులో ఆసక్తికర విషయాలు తెరపైకి వచ్చాయి.అవును... ఆంధ్రప్రదేశ్ లో మూడవ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో తలసరి ఆదాయ వివరాలతో పాటు.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను వెల్లడించారు.ఈ సందర్భంగా... తలసరి ఆదాయంలో రూ.1,59,620తో శ్రీకాకుళం జిల్లా లాస్ట్ ప్లేస్ లో నిలిచింది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే అభివృద్ధి



కనిపిస్తున్నప్పటికీ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చివరి ప్లేస్ లో నిలిచింది. ఇక ఏపీ ఆర్థిక రాజధానిగా చెప్పే విశాఖపట్నం మాత్రం ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. ఇందులో భాగంగా... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో విశాఖలో తలసరి ఆదాయాలు వరుసగా... రూ.4,02,798.. రూ.4,86,238.. రూ.5,32,893 గా ఉంది. దీంతో... ఈ 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ ఏపీలో తలసరి ఆదాయంలో విశాఖ జిల్లా ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది.ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లోనూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతో పోలిస్తే.. అనంతపురం జిల్లా అధిక తలసరి ఆదాయం కలిగి ఉండటం! వాస్తవానికి అనంతపురం జిల్లాను కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణిస్తారు.

మరోపక్క కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని చాలామంది భావిస్తారు. అయితే... జిల్లాల తలసరి ఆదాయంలో అనంతపురం జిల్లా ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా.. వృద్ధి సాధించిందని చెబుతున్నారు. దీంతో... తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాల్లోని ఉత్తమ విధానలను, వెనుకబడిన జిల్లాలో కూడా ఆదేశించారు.

# పిఠాపురంలో వర్మ మార్క్ రాజకీయం



**పిఠాపురం:**ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారు తున్నాయి. కూటమి లోని పార్టీలు ప్రభుత్వంలో భాగస్వాము లుకా కొనసాగుతూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ లో వర్మ గురించి నాగబాబు చేసిన వ్యాఖ్యలతో టీడీపీ స్థానిక కేడర్ ఆగ్రహంతో ఉంది. కొంత కాలంగా వర్మకు పిఠాపురంలో ప్రాధాన్యత లభించికపోయినా.. పొత్తు కోసం సర్దుకుపో పోయామని చెబుతున్న ఆయన మద్దతు దారులు.. ఇప్పుడు మాత్రం రూటు మార్చారు. తాజాగా పిఠాపురంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.మారుతున్న లెక్కలుపిఠాపురంలో 2024 ఎన్నికల్లో పవన్ కోసం టీడీపీ నేత వర్మ తన సీటు త్యాగం చేసారు. కూటమి అధికారంలోకి వస్తే తొలి విడత లోనే ఎమ్మెల్సీ చేస్తామని వర్మకు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. ఆ ఎన్నికల్లో పవన్ గెలుపు కోసం వర్మ పని చేసారు. తాజాగా జనసేన సభలో నాగబాబు తన సోదరుడు పవన్ గెలుపు వెనుక ఎవరైనా ఉన్నామని భావిస్తే వారి ఖర్మ అంటూ చేసిన వ్యాఖ్యలు టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పించాయి. నియోజకవర్గంలో వర్మ పైన సానుభూతి కి కారణమయ్యాయి. గత పది నెలల కాలంలో పలు సందర్భాల్లో వర్మకు తగిన ప్రాధాన్యత లేక పో యినా.. తాము పొత్తు కారణంగా సర్దుబాటు ధోరణితో వ్యవహరించామని టీడీపీ కార్యకర్తలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోంది.టీడీపీ వర్సస్ జనసేనతాజాగా నాగబాబు వ్యాఖ్యల తరువాత వర్మ ఎక్కడా స్పందించ లేదు. కేడర్ మాత్రం నాగబాబు వ్యాఖ్యలను తప్పు బడుతోంది. ఇక, నియోజకవర్గ పరిధిలోని గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో ఆర్ ఓ ప్లాంట్ ఓపెనింగ్ లో టీడీపీ, జనసేన కార్యకర్తలు మధ్య ఘర్షణ జరిగింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మను కార్యక్రమానికి పిలవకపోవడంతో టీడీపి కార్యకర్తల ఆగ్రహం వ్యక్తం చేసా రు. దీంతో, మధ్యలోనే కార్యక్రమం నుండి పిఠాపురం జనసేన ఇంఛార్జి మారెడ్డి శ్రీనివాస్ వెళ్లి పోయారు. తామంతా వర్మ చెప్పిన కారణంగానే జనసేనకు ఓటు వేసామని టీడీపీ కేడర్ నినాదాలు చేసారు. జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌ను అడ్డుకున్నారు. దీంతో, ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది.వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వకపోవటం .. ఇటు జనసేన నేతలు వర్మకు సరైన ప్రాధాన్యత కల్పిం చకపోవటం పైన టీడీపీ శ్రేణులు గుర్రుగా ఉన్నారు. వర్మ సైలెంట్ గా తన పని తాను చేసుకొని వెళ్తున్నారు. కేడర్, స్థానిక ప్రజల్లో వర్మకు మద్దతు పెరుగుతోంది. వర్మ మాత్రం నియోజకవర్గానికి సేవ చేయటమే తనకు అన్నింటికన్నా ఇష్టమని చెబుతున్నారు.

# పంజాబ్ బ్యాంక్ ను ముంచిన మెహుల్ ఛోక్సీ ఎక్కడున్నాడో తెలుసా



**పంజాబ్:**పంజాబ్ నేషనల్ బ్యాంకును 13 వేల కోట్ల రూపాయలు మోసం చేసి దేశం విడిచి పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ ఎట్టకేలకు బెల్జియంలోనే ఉన్నట్లు ఆ దేశ ప్రభుత్వం ధ్రువీకరించడం భారత ప్రభుత్వానికి ఒక రకంగా ఎదురుదెబ్బే అని చెప్పాలి. ఇంతకాలం ఛోక్సీ ఎక్కడ ఉన్నాడనే దానిపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినప్పటికీ, అతన్ని భారత్‌కు రప్పించేందుకు ఇది మరింత సంక్లిష్టమైన ప్రక్రియగా మారే అవకాశం ఉంది.గతంలో ఛోక్సీ ఆంటిగ్వా - బార్బుడా పౌరసత్వం తీసుకున్నాడని వార్తలు వచ్చాయి. అయితే ఇటీవల ఆయన బెల్జియం పౌరసత్వం కూడా పొందారని, తన భార్యతో కలిసి అక్కడే నివసిస్తున్నట్లు సమాచారం రావడంతో ఈ విషయం మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా బెల్జియం విదేశాంగ మంత్రిత్వ శాఖ స్వయంగా ఈ విషయాన్ని ధృవీకరించడంతో, ఛోక్సీ బెల్జియంలోనే ఉన్నాడనేది స్పష్టమైంది. అయితే ఆయన వ్యక్తిగత కేసులపై ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమని బెల్జియం ప్రభుత్వం తెలపడం గమనార్హం.మరోవైపు ఛోక్సీని తమకు అప్పగించాలని కోరుతూ భారత అధికారులు బెల్జియం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇదే కేసులో సహ నిందితుడిగా ఉన్న నీరవ్ మోదీని లండన్ నుండి రప్పించేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బెల్జియంలో ఉన్న ఛోక్సీని కూడా భారత్‌కు తీసుకురావడం భారత ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారనుంది.ఇంతకుముందు ఆంటిగ్వా - బార్బుడా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ మెహుల్ ఛోక్సీ తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లారని చెప్పడం గమనార్హం. అయితే, ఆయన తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే ఛోక్సీ బెల్జియంలో ఉన్నట్లు వార్తలు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది.బెల్జియం జాతీయురాలైన తన భార్య ప్రీతి ఛోక్సీ సహాయంతో 2023 నవంబరులో మెహుల్ ఛోక్సీ "ఎఫ్ రెసిడెన్సీ కార్డ్" పొందినట్లు తెలుస్తోంది. ఈ కార్డు ద్వారా కొన్ని షరతుల మేరకు జీవిత భాగస్వామితో కలిసి బెల్జియంలో చట్టబద్ధంగా నివసించవచ్చు. అయితే ఈ కార్డు పొందడానికి ఆయన తప్పుడు పత్రాలు సమర్పించారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఏమిటంటే, ఛోక్సీ ఇప్పటికీ భారత పౌరసత్వాన్ని వదులుకోలేదు.మొత్తం మీద చూసుకుంటే మెహుల్ ఛోక్సీ బెల్జియంలో ఉన్నట్లు నిర్ధారణ కావడం భారత ప్రభుత్వానికి ఒక క్లిష్టమైన పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఒకవైపు నీరవ్ మోదీని లండన్ నుండి రప్పించే ప్రయత్నాలు కొనసాగుతుండగా, ఇప్పుడు బెల్జియంలో ఉన్న ఛోక్సీని కూడా భారత్‌కు తీవ్రంగా ప్రయత్నించాల్సి ఉంటుంది.

## చంద్రబాబు ఇఫ్తార్ బాయ్ కాట్ ముస్లిం పర్సనల్ లాబోర్డు సంచలన పిలుపు

**విజయవాడ:**వక్ఫ్ చట్టం సవరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్న తరుణంలో దానికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వంపైనా దాని ప్రభావం పడుతోంది. రేపు విజయవాడలో చంద్రబాబు ప్రభుత్వం అధికారికంగా ఇస్తున్న రంజాన్ ఇఫ్తార్ పార్టీతో పాటు జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పార్టీల్ని సైతం బహిష్కరించాలని ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. విజయవాడలో ఈ మేరకు ప్రకటన చేసింది.ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన వక్ఫ్ ఆస్తి హక్కును కాలరాసేలా కేంద్రం తెస్తున్న బిల్లుకు చంద్రబాబు పార్టీ టీడీపీ మద్దతునివ్వడంపై ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు నేతలు మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో లాబోర్డు నాయకులు వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 41 సవరణలు ఉండగా.. వీటిలో నామమాత్రంగా ఆరు, ఏడు సవరణలు చేసి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోందని జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షుడు రఫీక్ ఆరోపించారు. దీనికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందుల్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.రాష్ట్రంలో అధికార కూటమి పార్టీలు కేంద్రం తెస్తున్న వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇస్తున్నందున వారు ఏర్పాటు చేస్తున్న రంజాన్ ఇఫ్తార్ విందుల్ని బాయ్ కాట్ చేసి దూరంగా ఉండాలని ముస్లింలకు పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని, అయితే వక్ఫ్ బిల్లుకు మద్దతునిస్తున్నందునే ఇఫ్తార్ విందుల బాయ్ కాట్ పిలుపు ఇస్తున్నట్లు తెలిపింది. తద్వారా తమ నిరసన తెలపబోతున్నట్లు లాబోర్డు నేతలు తెలిపారు. కాబట్టి ముస్లింలు ఎవరూ ఈ విందుల్లో పాల్గొనవద్దని కోరింది.వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యులు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ముస్లింల హక్కులను కాపాడేందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకోవాలని కూడా కోరారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల మతపరమైన అంశాల్లో జోక్యంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించారు. మతపరమైన నిర్వహణ ఆయా మతాలే చూసుకుంటాయని తెలిపారు.బిల్లులో పారదర్శకత లేదని, ముస్లింల పై జరుగుతున్న కుట్ర అని వారు ఆరోపించారు. ప్రతీ మతానికి వారికి సంబంధించిన భూములను రక్షించుకునేందుకు బోర్డులు ఉన్నాయని, ముస్లింలకు మాత్రమే బోర్డు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. భవిష్యత్తులో అన్నిమతాలకు ఇదే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగుతాయని, ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్ లో భారీ నిరసన చేపడతామని ప్రకటించారు.




## ఏపీలో ఫ్రీ గ్యాస్ సిలెండర్లపై సర్కార్ అలర్ట్

**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీ అయిన మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాన్ని గతేడాదే అమలు చేయడం ప్రారంభించింది. అయితే నాలుగు నెలలకోసారి ఒక్క గ్యాస్ సిలెండర్ చొప్పున ఏడాదికి మూడు సిలెండర్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. దీని ప్రకారం డిసెంబర్ లో ప్రారంభమైన ఈ పథకంలో తొలి గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకునే గడువు ఈ నెల 31 వరకే ఉంది. దీంతో ఆ లోపు బుక్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు.తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే అవకాశం మార్చి 31 వరకే ఉందని, ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహారం, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ మరోసారి కోరారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారని, వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పిం చారన్నారు.ప్రతి ఏడాది ఏప్రిల్ -జూలై (01), ఆగష్టు -నవంబర్ (01), డిసెంబర్ -మార్చి (01) మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలుగా ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం, రైస్ కార్డ్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో రైస్ కార్డుతో అనుసంధానం అయి ఉండాలని తెలిపారు. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు.



## ఏపీలో రేషన్ కార్డుదారులకు అలర్ట్.. ఆ పనికి మార్చి 31 లాస్ట్ డేట్

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ లోని రేషన్కా ర్డుదారులను కూటమి ప్రభుత్వం అలర్ట్ చేస్తోంది. మార్చి 31 లోపు రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయిం చుకోవాలని వెల్లడించింది. ఈ కేవైసీ పూర్తి చేయకపోతే బియ్యం పంపిణీ నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. ఇక గతంలోనే రేషన్కార్డులో ఉన్న కుటుంబసభ్యులందరికి ఈ కేవైసీ చేశారు. అయితే కొంతమంది ఈ కేవైసీ చేయించుకోకపోవడంతో వారు కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయలని ప్రభుత్వం సూచిస్తోంది.ప్రభుత్వం గత రెండు నెలలుగా ఈ కేవైసీ చేయించుకోవాలని రేషన్ కార్డు ఉన్నవారికి అవగాహన కల్పిస్తుంది. కానీ పలు ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి నిమిత్తం పక్క జిల్లాలకు, వేరే రాష్ట్రాలకు సైతం వెళ్లడంతో ఈ కేవైసీ చేయించుకోలేకపోయారు. అంతే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్నారు.



# కుక్కల తిండిని వదల్లేదా జగన్ పాలనలో వెలుగులోకి మరో కుంభకోణం

**అమరావతి:**మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మరో అవినీతి కుంభకోణం తాజాగా బయటపడింది. ఈసారి పోలీసు శాఖలో విధులు నిర్వర్తించే శిక్షణ పొందుతున్న జాగిలాలకు (కుక్కలు) పెట్టే ఆహారంలోనూ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. నాసిరకమైన ఆహారాన్ని కొనుగోలు చేసి జాగిలాల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని, అంతేకాకుండా కుక్క పిల్లల కొనుగోలులోనూ నిబంధనలు ఉల్లంఘించారని ప్రభుత్వం తాజాగా గుర్తించింది. ఈ నేపథ్యంలో బాధ్యులైన అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి అభియోగాలు నమోదు చేసింది. ఈ మేరకు హెూంశాఖ ఇన్ఛార్జి ముఖ్యకార్యదర్శి జి.విజయ్కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఎచ్చెర్ల ఏపీఎస్పీ బెటాలియన్లో డీఎస్పీగా పనిచేస్తున్న టి.శ్రీనివాసరావు, గతంలో 2012 ఫిబ్రవరి నుంచి 2023 మే 3 వరకు రాష్ట్ర స్థాయిలో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ స్పెషల్ సెక్యూరిటీ గ్రూపుల్లోని డాగ్ స్క్వాడ్ విభాగానికి ఇన్ఛార్జ్గా ఉన్నారు. శిక్షణకు అనువైన జాగిలాల ఎంపిక, వాటి కొనుగోలు బాధ్యతలు ఆయన చూసేవారు. ఈ సమయంలో ఆయన నిబంధనలు పాటించకుండా 35 కుక్క పిల్లలను కొనుగోలు చేశారని తేలింది. అంతేకాకుండా, నిర్దేశిత ప్రమాణాలు లేని నాసిరకమైన ఆహారాన్ని కొనుగోలు చేసి వాటికి పెట్టేవారని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఆహారంలో 8 రకాల పదార్థాలు ప్రమాణాల కంటే



చాలా తక్కువగా ఉండటంతో శిక్షణ పొందుతున్న కుక్క పిల్లల ఆరోగ్యం దెబ్బతింది.దీంతో ఆరు కుక్క పిల్లలను శిక్షణ నుంచి తప్పించి, వాటి స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చారు. అయితే, ఇలా చేయాలంటే హ్యాండ్లర్ల రిక్వెస్ట్ లెటర్, ఇన్స్ట్రక్టర్ల అభిప్రాయం, వెటర్నరీ వైద్యుల సర్టిఫికేషన్, ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఈ నిబంధనలేవీ పాటించలేదని గుర్తించారు. దీనివల్ల కొత్తగా తెచ్చిన కుక్క పిల్లలకు వ్యాక్సినేషన్, ఆహారం వంటి వాటి ఖర్చులకు అదనంగా బడ్జెట్ కేటాయించాల్సి వచ్చింది. శిక్షణ కూడా ఆలస్యమైంది. ఈ వ్యవహారం వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 జనవరి 28 నుంచి 2023 ఏప్రిల్ 24 మధ్య జరిగిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావుతో పాటు అప్పట్లో ఐఎస్డబ్ల్యూ విభాగం ఎస్పీగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కె.సూర్యభాస్కర్రెడ్డిపైనా ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది.- ఆయిల్లోనూ స్వాహా పర్వం...కేవలం కుక్కల ఆహారంలోనే కాకుండా, ఐఎస్డబ్ల్యూలోని పోలీసు వాహనాలకు కొట్టే ఆయిల్ విషయంలోనూ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. 2022 మే నుంచి 2023 ఏప్రిల్ మధ్య 8 వాహనాలకు 4,093 లీటర్ల పెట్రోల్ వినియోగించినట్లు రికార్డుల్లో చూపించి నిధులు డ్రా చేసుకున్నారు. అయితే ఆ సమయంలో ఆ వాహనాలు అసలు తిరగనేలేదని తేలింది. అప్పట్లో ఐఎస్డబ్ల్యూ మోటారు ట్రాన్స్పోర్ట్ విభాగంలో డీఎస్పీగా పనిచేసి ప్రస్తుతం పీటీవో డీఎస్పీగా ఉన్న డి.కోటేశ్వరరావు, ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఆర్ఎస్సైగా పనిచేస్తున్న ఎం.సతీష్కుమార్, కాకినాడ బెటాలియన్లో ఆర్ఎస్సైగా ఎం.కృష్ణను ఈ నిధుల దుర్వినియోగానికి బాధ్యులుగా ప్రభుత్వం పేర్కొంది. ఐఎస్డబ్ల్యూ విభాగం ఎస్పీగా పనిచేసి పదవీ విరమణ చేసిన కె.సూర్యభాస్కర్రెడ్డి పర్యవేక్షణ లోపం వల్లే ఈ అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఆయన ఇద్దరు ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ప్రభుత్వం అభియోగాలు మోపింది.మొత్తానికి జగన్ పాలనలో పోలీసు శాఖలో జరిగిన ఈ తాజా కుంభకోణం సంచలనమైంది. ప్రభుత్వ నిధులు ఏ స్థాయిలో దుర్వినియోగమయ్యాయో తెలియజేస్తోంది. శిక్షణ పొందుతున్న మూగజీవాల ఆహారం విషయంలోనూ కక్కుర్తి పడటం విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనపై ప్రభుత్వం వేచి చూడాలి.

# విడదల రజనీని వైసీపీ మోయడం అవసరమా



**చిలకలూరిపేట :**విడదల రజనీ. టీడీపీ నుంచి జంప్ చేసి వైసీపీలోకి వచ్చిన నాయకురాలు. ఆమె చిలకలూరిపేట నుంచి 2019లో జగన్ వేవ్ లో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత ఆమెకు మంత్రి పదవి కూడా దక్కింది. దాంతో ఆమె స్టేట్ వైడ్ లీడర్ అన్న ఇంప్రెషన్ అయితే క్రియేట్ అయింది. నిజానికి విడదల రజనీకి అంత బలం ఉందా స్థాన బలం ఏ మేరకు ఉంది. ఆమె రాజకీయ పరపతి పలుకుబడి వైసీపీకి ఎంత మేరకు ప్లస్ అయ్యాయి అన్నది వైసీపీలోని వారే ఆలోచించుకోవాల్సి వస్తోంది.వైసీపీ పుట్టిన నాటి నుంచి అందులో ఉన్న వారు మర్రి రాజశేఖర్ వంటి వారు. పునాది నుంచి ఉన్న వారు ఇపుడు పార్టీని వీడిపోయారు. టీడీపీలో విడదల రజనీ ఉన్నపుడు వైసీపీ అధినాయకత్వాన్ని చాలా ఎక్కువగా విమర్శలు చేస్తూ వచ్చారు. కానీ ఆమెను చేర్చుకుని అందలాలు అందించడమే వైసీపీలో స్పెషాలిటీ అని అంటున్నారు.ఇక ఆమె ఎమ్మెల్యే అయ్యాక వైసీపీలో వర్గ పోరుకు నాంది పలికారు అని అంటారు. పార్టీలో ముందు నుంచి ఉన్న వారు తన గెలుపునకు సహకరించిన వారిని ఆమె సైడ్ చేయడంతోనే చిలకలూరిపేట వైసీపీలో విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని అంటారు.ఇక ఆమె మంత్రి అయ్యాక అనుసరించిన విధానాలు దూకుడు వంటి వాటి మీద చర్చ ఉండనే ఉంది. ఆమె హయాంలో అక్రమాలు జరిగాయని టీడీపీ ప్రభుత్వం ఒక వైపు కేసులు పెడుతోంది. ఆమె హయాంలో జరిగిన అవకతవకలను ఒక్కోటీ వెలికితీస్తున్నారు. ఇక ఆమె అధికారంలో ఉన్నపుడు బాధితులం అయ్యామని అంటున్న వారికి ఇపుడు టీడీపీ అండగా ఉండటంతో ధైర్యంగా బయటకు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. దాంతో ఆమె కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విడదల రజనీ మాత్రం తన మీద పెడుతున్న కేసులు అన్నీ రాజకీయ కక్షతోనే అని అంటున్నా ఆధారాలు ఉన్నాయని కూటమి పెద్దలతో పాటు అంతా అంటున్నారు.అనూహ్యంగా మంత్రిగా అవకాశం రావడంతో ఆమె రాజకీయగా దూకుడు చేశారని అంటున్నారు. ఆమె అనుచరులు ఆమె వర్గం అంతా కూడా చిలకలూరిపేటనే కాదు మొత్తం పల్నాడు జిల్లాలోనే చక్రం తిప్పారని అంటున్నారు. ఆమె సమీప బంధువులు పీఏ కలెక్షన్ల పర్వానికి తెర తీశారు అన్న విమర్శలు ఉన్నాయి.అలాగే బదిలీలు ప్రమోషన్లలో విపరీతంగా అవినీతి ఆ రోజులలో జరిగింది అని అంటున్నారు. ఇక వైద్య ఆరోగ్య శాఖలో అడ్డగోలు నియామకాలు చేపట్టారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇక స్టోన్ క్రషర్ యజమాని ఒకరిని బెదిరించి రెండు కోట్ల రూపాయలు పైగా వసూలు చేసినట్లుగా బాధితులు ఆరోపిస్తున్నారుఇవే కాదు రైతులు కొందరికి ప్రభుత్వం సొసైటీగా ఏర్పడితే ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆ సాగు భూముల మీద వైసీపీ పెద్దల కన్ను పడడంతో ఆ భూములకు రేటు ఫిక్స్ చేసి మరీ వారికి రైతుల నుంచి విక్రయించేలా చేయడంతో మాజీ మంత్రి వర్గీయుల పాత్ర కీలకంగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. అంతే కాదు జగనన్న కాలనీల పేరిట రైతుల నుంచి భూములు తీసుకుని ప్రభుత్వం కట్టిన రేటు కంటే తక్కువ మొత్తాన్ని వారికి చెల్లించి నోట్లో మట్టి కొట్టారన్న దాని మీద వారంతా పోలీస్ స్టేషన్లకు వెళ్ళి మరీ ఫిర్యాదులు చేస్తున్నారు.ఇలా ఒకటి రెండూ కాదు అనేక వివాదాలు అనేక విషయాలలో మాజీ మంత్రి పేరు రావడం ఆమె మీద కేసులు పెడుతున్నారు. దాంతో ఆమె అరెస్ట్ తప్పదని కూడా ప్రచారం సాగుతోంది. అయితే ఇంత జరిగినా వైసీపీ విడదల రజనీని మోయాలా అన్న చర్చ కూడా సాగుతోది. ఆమె వల్ల పార్టీకి ఎంత మేరకు లాభం అన్న చర్చ కూడా చేసేవారు ఉన్నారు. బలమైన నాయకులను ఎంతో మందిని కేవలం ఆమె కోసం వదులుకోవడం ద్వారా వైసీపీ ఇప్పటికే భారీ ఎత్తున రాజకీయ మూల్యం చెల్లించింది అని అంటున్నారు.ఇపుడు ఆమెను వెనకేసుకుని వైసీపీ వస్తే కనుక ఆ తప్పులను మోయడం తప్ప వేరొకటి కాదని అంటున్నారు. ఒక విధంగా పార్టీ ఇమేజ్ ని ఫణంగా పెట్టి ఇదంతా చేయాలని అంటున్నారు. వైసీపీ అయితే ఏమి ఆలోచిస్తోందో తెలియదు కానీ పేటలో ఉన్న వైసీపీ నేతలు క్యాడర్ మాత్రం ఈ విషయంలో పార్టీ గమ్మున ఉంటే వాస్తవాలు అవే బయటకు వస్తాయని అంటున్నారుట. మొత్తానికి విడదల రజనీ ఇపుడు చిక్కుల్లో పడ్డారు.

# నాలుగు లక్షలు వర్సెస్ మూడు వేలు : సోషల్ మీడియాలో పంచ్‌లు

**అమరావతి:**మంత్రి నారా లోకేష్ .. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉంటారన్న పేరుంది. ఆయన ఏ విషయాన్నయినా.. ఎలాంటి మొహమాటం లేకుండా ప్రజలతో పంచుకుంటారు. ఫొటోలు, వీడియోలు, కామెంట్లు ఇలా.. అన్ని విషయాలను ప్రజలకు చేరువ చేస్తారు. ప్రజల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటారు. అయితే.. ఇప్పుడు ఇదే సోషల్ మీడియా వేదికగా.. నారా లోకేష్కు కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. ఆయనను ప్రశ్నిస్తూ.. గత రెండు మూడు రోజులుగా కొందరు పోస్టులు పెడుతున్నారు.4 లక్షలు ఏమయ్యాయి సర్! అంటూ మెజారిటీ ప్రజల నుంచి పోస్టులు ఎదురవుతున్నాయి. కొందరు.. ఇంకెప్పుడు 4 లాక్స్ అని అంటున్నారు. దీనికి కారణం.. ఎన్నికలకు ముందు ఇచ్చిన కీలక హామీ. ఏటా 4 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని.. వాటిని భర్తీ చేస్తామని నారా లోకేష్ చెప్పడమే. కానీ, ఇప్పటికి పది మాసాల్లోకి ప్రభుత్వం వచ్చినా.. ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. ఒక్క పోస్టు కూడా



ఇవ్వలేదు. ఇది ఒకరకంగా సర్కారుకు కూడా ఇబ్బందిగానే ఉంది.మరోవైపు మెగా డీఎస్సీ ద్వారా.. భర్తీ చేయాలని అనుకున్నా 6 వేల పోస్టులు మాత్రమే ఉన్నాయి. దీనికి కూడా ఇంకా నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇక, ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ అవుతున్న ఉద్యోగాలు కూడా.. పదుల సంఖ్యలోనే ఉన్నాయి. అంటే.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏటా నాలుగు లక్షల చొప్పున ఉపాధి, ఉద్యోగాలు ఇచ్చేందుకు.. ప్రభుత్వానికి ఇంకా సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు.. మొత్తం ఐదేళ్లు పూర్తయ్యే సరికి 20 లక్షల ఉద్యోగాలు, లేదా ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉంటుంది.

ఇవన్నీ ఒక ఎత్తయితే.. మరో సమస్య కూడా.. సర్కారును మంత్రి నారా లోకేష్ను వెంటాడుతోంది. అదే.. నిరుద్యోగ భృతి. ఉద్యోగం లేదా ఉపాధి వచ్చే వరకు.. రాష్ట్రంలోని నిరుద్యోగులకు నెలకు రూ.3000 చొప్పున ఇస్తామని చంద్రబాబు, నారా లోకేష్ సహా పవన్ కల్యాణ్ హామీలు ఇచ్చారు.కానీ, ఇప్పటి వరకు అసలు నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారన్న లెక్కే తీయలేదు. పైగా తాజాగా ప్రకటించిన 2025-26 వార్షిక బడ్జెట్లో దీని ప్రస్తావనే చేయలేదు. దీంతో నిరుద్యోగులు.. అటు 4 లక్షలతోపాటు.. ఇటు 3వేల రూపాయల వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తుండడం ఒకింత ఇబ్బందేనని చెప్పాలి.

# జైలు గోడల మధ్య రగులుతున్న వైసీపీ నేతలు

**విజయవాడ :**విజయవాడ జైలు నుంచి కోర్టుకు వచ్చిన వల్లభనేని వంశీ అడుగులు నిశ్శబ్దంగా నిస్సహాయంగా కనిపించాయి. నిన్నటి వరకు నియోజక వర్గంలో తన మాట వేదంగా చెల్లుబాటు అయ్యేది. ముఖ్యమంత్రి జగన్తో సన్నిహితంగా ఉండేవాడు. పార్టీ కోసం, జగన్ కోసం గొంతు చించుకుని మాట్లాడిన రోజులు గుర్తొచ్చాయి. ఇప్పుడు అదే పార్టీ, వైసీపీ నేతలు తనకు బెయిల్ విషయంలో న్యాయ సహాయం చేయడం లేదని.. విడిపి ంచేలా బలమైన ప్రయత్నాలు చేయడం లేదని.. తనను పట్టించుకోవడం లేదన్న ఆవేదన, ఆక్రందన ఆయనలో వినిపిస్తోందని సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.రిమాండ్ గడువు ముగిసిన ప్రతిసారీ ఏదో ఒక ఆశ. ఈసారైనా బెయిల్ వస్తుందేమోనని ఎదురుచూడటం. కానీ, కోర్టు మళ్లీ నిరాశపరచడంతో జైల్లో ఉన్న వైసీపీ నేతల్లో సహనం నశిస్తోంది. “ఇన్ని కష్టాల్లో ఉంటే కనీసం ఒక న్యాయవాదిని కూడా పెట్టలేరా?” తన అనుచ రులతో ఆవేదనగా అన్నాడట వంశీ. ఈ మేరకు సోషల్ మీడియాలో వారి బాధ బయటకొచ్చింది.. ఒకప్పుడు తన చుట్టూ తిరిగిన నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని వంశీ బాధపడుతున్నాడట... జగన్





ఒక్కసారి వచ్చి వెళ్లారే తప్ప, ఆ తర్వాత కనీసం పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నాడట..మరోవైపు రాజమండ్రి జైలులో ఉన్న బోరుగడ్డ అనిల్ కుమార్ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. సోషల్ మీడియాలో తన మాటలతో ప్రత్యర్థులను దుమ్మెత్తిపోసిన అనిల్ ఇప్పుడు తాను చిక్కుల్లో పడ్డాడు. కోర్టు ధిక్కరణ కేసు అతడిని మరింతగా భయపెడుతోంది. రాజమండ్రి జైలు అధికారులకు లొంగిపోవడంలో జరిగిన ఆలస్యాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. “ఇంత చేసింది ఎవరి కోసం? నా కోసమా?” అని తన సన్నిహితులతో వాపోయాడట అనిల్. బలమైన లాయర్లను ఏర్పాటు చేయమని పార్టీని వేడుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆవేదన చెందుతున్నాడట..వల్లభనేని వంశీ, అనిల్ మాత్రమే కష్టాల్లో ఉన్న ఆగ్రహం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇలాంటి కలలు పదేపదే వస్తున్నాయా.. మీ భవిష్యత్ ప్రమాదంలో ఉందని అర్ధం.. తస్మాత్ జాగ్రత్త..




ప్రతి ఒక్కరికీ నిద్ర పోయే సమయంలో కలలు వస్తాయి. ఈ కలలకు మానవ జీవితానికి సంబంధం ఉందని స్వప్న శాస్త్రం పేర్కొంది. కలలు భావోద్వేగాలు. కొన్ని కలలు నిద్ర నుంచి మేల్కొన్న తర్వాత చెదిరిపోతాయి. కొన్ని రకాల కలలు తరచుగా వస్తూ.. మనసుని లోతైన గాయం చేస్తాయి. స్వప్న శాస్త్రం ప్రకారం ఒక్కో కలకి ఒక్కో అర్థం ఉంది. అదే విధంగా పర్వతాల నుంచి లేదా పైకప్పుల నుంచి కిందకు పడిపోతున్నట్లు మీరు తరచుగా కలలు కంటున్నారా? జాగ్రత్త.. భవిష్యత్ లో పెను ప్రమాదం రానుందని హెచ్చరిక అట.కలలు కనడం మన చేతుల్లో లేదు. మనం నిద్రలో ఏమి కలలు కంటామో అది మన నియంత్రణకు మించినది. మనం నిద్రపోతున్నప్పుడు వచ్చే కలలలో మెలకువ వచ్చిన తర్వాత చాలా వరకు మర్చిపోతాము. కానీ కొన్ని కలలు మన మనస్సులపై ఒక ముద్ర వేస్తాయి. పదే పదే ఒకే కల రావడం వలన ఆ కలల నుంచి బయటపడలేము. దాదాపు ఇలాంటి అనుభవం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. అదే విధంగా ఎత్తైన ప్రదేశం నుంచి కింద పడుతున్నట్లు కల వచ్చినా.. పర్వతం పై నుంచి లేదా ఇంటి పైకప్పు లేదా మెట్లపై నుంచి పడటం వంటి కలలు రావడం సర్వ సాధారణం. దాదాపు మనందరికీ ఏదో ఒక సమయంలో ఇలాంటి కల వస్తూనే ఉంటుంది. ఇలాంటి కలను చూసిన వెంటనే మనం మేల్కొంటాము. అయితే ఇలాంటి కలలు ఎందుకు వస్తాయి? దాని వెనుక కారణం ఏమిటి? అన్న వివరణ స్వప్న శాస్త్రంలో ఉంది.ఇంటి పైకప్పు నుంచి లేదా ఎత్తైన భాగం నుంచి కిందకు పడిపోతున్నట్లు కలలు కనడం అంత మంచిది కాదు. ఈ రకమైన కల భవిష్యత్తులో కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ జరగనున్నాడని ముందస్తు సూచన. కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఇటువంటి కల కనిపిస్తే.. ఆ ప్రభావం ఇంట్లో ఉండే ప్రతి సభ్యుడి మీద ఉంటుంది.పై నుంచి కిందకు పడిపోయినట్లు కలలు కనడం అనేక ఇతర విషయాలను కూడా సూచిస్తుంది. ఎత్తు నుంచి కిందకు పడిపోవడం ఒక ప్రమాదంగా పరిగణించబడుతుంది. కనుక ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదు. అలాంటి కలలు భవిష్యత్తులో జరిగే ప్రమాదాలను సూచిస్తాయి. కనుక జాగ్రత్తగా ఉండండి.నిద్రలో పర్వత శిఖరం నుంచి పడిపోతున్నారా? ఈ రకమైన కల అస్సలు మంచిది కాదు. ఇలాంటి కల భవిష్యత్తులో రాబోయే ఇబ్బందులను సూచిస్తుంది. సాధారణంగా ఈ రకమైన కల భవిష్యత్తులో ఆర్థిక సమస్యలు రానున్నయని ముందస్తు హెచ్చరిక. ఈ రకమైన కల జీవితంలో ఆర్థిక సంక్షోభాన్ని సూచిస్తుంది.మెట్లపై నుంచి పడిపోతున్నట్లు కలలు కనడం కూడా మంచిది కాదు. ఈ రకమైన కల కూడా భవిష్యత్ గురించి కొంత సూచనను ఇస్తుంది. అలాంటి కలలను పదే పదే చూడటం అంటే మీకు ఆత్మవిశ్వాసం లేదని అర్థం.అదేవిధంగా జారిపడిపోతున్నట్లు కలలు కనడం అస్సలు మంచిది కాదు. భవిష్యత్తులో మనం ప్రియమైన వ్యక్తి చేతిలో మోసానికి గురయ్యే అవకాశం ఉందని అలాంటి కలలు సూచిస్తున్నాయి. మీకు ఇలాంటి కలలను చూసినట్లయితే మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది.

## ఒక్కసారిగా ఎక్కువ నీరు తాగితే ఏమవుతుందో తెలుసా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..?

వేసవి కాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. కానీ నీటిని సరైన పద్ధతిలో తాగకపోతే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఒక్కసారిగా ఎక్కువ నీరు తాగడం వల్ల సోడియం స్థాయిలు తగ్గిపోతాయి. మరి వేసవిలో ఎంత నీరు తాగాలి..? ఏ విధంగా తాగితే మంచిది..? ఈ విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.చల్లని నీరు తాగితే శరీరానికి మేలు జరుగుతుందనుకునే వారు చాలా మంది ఉంటారు. వేసవి కాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. కానీ ఒకేసారి ఎక్కువ నీరు తాగితే ఒంటికి ప్రమాదం కలిగించే పరిస్థితి ఏర్పడవచ్చు. ముఖ్యంగా ఎండలో ఉన్నాక వెంటనే లీటరు పైగా నీరు తాగడం అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది.వేసవిలో నీరు తాగే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. క్రమం తప్పకుండా తగినన్ని నీళ్లు తాగాలి కానీ.. ఒకేసారి అధికంగా తాగడం వల్ల శరీరంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. శరీరానికి అవసరమైన నీటి మోతాదును తెలుసుకుని కొద్దికొద్దిగా తాగటం మంచిది.ఎవరికి ఎంత నీరు అవసరం:ఇంట్లో ఉండే మహిళలు, పెద్దవారు: రోజుకు 3-4 లీటర్ల వరకు తాగడం మంచిది.విద్యార్థులు, ఉద్యోగస్తులు: ఎయిర్ కండిషన్ గదుల్లో పనిచేసేవారు 2.5-3 లీటర్లు తాగాలి.బయట ఎక్కువ సమయం గడిపే వారు: కూలీలు, రైతులు 4-5 లీటర్ల వరకు తాగాలి.ఆరోగ్య సమస్యలు ఉన్నవారు: గుండె, కిడ్నీ, షుగర్ ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి.ఎండలో ఉండే సమయంలో ఏం చేయాలి:ఎండకు వెళ్లే ముందు కొద్దిగా నీరు తాగడం మంచిది.పని చేసే సమయంలో ఎలక్ట్రోలైట్ వాటర్, కొబ్బరి నీరు తాగడం ఆరోగ్యానికి మేలు.టైమ్‌కు నీరు తాగేందుకు అలారం పెట్టుకోవడం వల్ల మర్చిపోకుండా ఉంటారు.నీరు తాగే సరైన పద్ధతి ఏంటి.:ఒక్కసారిగా అధికంగా నీరు తాగకూడదు.గ్లాస్ ద్వారా తాగడం ఉత్తమం.గోరువెచ్చని లేదా గది ఉష్ణోగ్రత కలిగిన నీరు తాగాలి.సోడా, తీపి కూల్‌డ్రింక్స్ పక్కన పెట్టాలి.ఒకేసారి లీటరు పైగా నీరు తాగితే హైపోనాట్రీమియా అనే సమస్య వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల రక్తంలో సోడియం స్థాయిలు తగ్గిపోతాయి. దీని వల్ల తలనొప్పి, బలహీనత, ఒళ్లు అదిరిపోవడం, కొన్నిసార్లు కోమాలోకి వెళ్లే పరిస్థితి కూడా ఏర్పడొచ్చు. వేసవిలో నీరు తాగే విధానం సరైన రీతిలో ఉంటే అనారోగ్య సమస్యలు రాకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. నీటి మోతాదును అంచనా వేసుకుని, శరీరానికి అవసరమైనంత మాత్రమే తాగడం ఉత్తమం.

## జుట్టు కత్తిరించుకోవడానికి నియమాలున్నాయి.. ఉత్తమమైన రోజులు.. ఏమిటో తెలుసా



హిందూ సంప్రదాయంలో జుట్టు కత్తిరించుకోవడం కేవలం సౌందర్యం కోసం మాత్రమే కాదు.. ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంది. సోమ, బుధ, శుక్రవారాలు శుభ దినాలుగా భావిస్తారు. మంగళ, శని, ఆదివారాలు, అమావాస్య, పౌర్ణమి, సూర్యాస్తమయం తర్వాత జుట్టు కత్తిరించ కూడదు. కుటుంబ బంధా లు, ఆర్థిక స్థితి, దాంపత్య జీవితంపై ఈ నమ్మకాలు ప్రభావం చూపుతాయని విశ్వాసం.పురాణాల నమ్మకాల ప్రకారం హిందూ మతంలో పూర్వకాలం నుంచి నేటి వరకూ అనేక సంప్రదాయాలను అనుసరిస్తూ ఉన్నారు. మన తాతముత్తాల కాలం నుంచి కొన్ని పనులను చేసే విషయంలో నమ్మకాలు ఇంకా కొనసాగుతున్నాయి. అలంటి నమ్మకమే ఒకటి జుట్టు కత్తిరించుకోవడం. అవును జుట్టు కత్తిరించుకోవడానికి కూడా కొన్ని షరతులు ఉన్నాయి. వారంలో ఏ రోజు జుట్టు కత్తిరించు కోవాలి? ఏ రోజు జుట్టు కత్తిరించకూడదు? ఈ రోజు తెలుసుకుందాం..సోమవారం, బుధ వారం, శుక్రవారం జుట్టు కత్తిరించుకోవడానికి అత్యంత పవిత్రమైన రోజులుగా చెబుతారు. అదే సమయంలో మంగళవారాలు, శనివారాలు, ఆదివారాల్లో జుట్టు కత్తిరించడం నిషేధించ బడింది.అంతేకాదు తిథుల్లో అమావాస్య, పౌర్ణమి తిథుల్లో జుట్టు కత్తిరించుకోకూడదు. ఇక ఏ రోజు అయినా సరే సూర్యాస్తమయం తర్వాత జుట్టు కత్తిరించకూడదు. ఇలా చేయడం వలన ఆ వ్యక్తి ఆరోగ్యం, శక్తి , శ్రేయస్సుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నమ్ముతారు.మానసిక ప్రశాంతత, ఆరోగ్య ప్రయోజనాలు:సోమవారం చంద్రునికి సంబంధించిన రోజు అని చెబుతారు. ఈ రోజున జుట్టు కత్తిరించడం వల్ల కుటుంబ సంబంధాలు బలపడతాయని.. తద్వారా కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి గొడవలు రాకుండా ఉంటాయని నమ్ముతారు.ఆర్థిక శ్రేయస్సు.. పెరిగిన విశ్వాసం: బుధవారం రోజున జుట్టు కత్తిరించుకోవడం వల్ల వ్యక్తి ఆర్థిక శ్రేయస్సు పెరుగుతుందని అంటారు. ఈ రోజు గణేశుడికి అంకితం చేయబడిన రోజు. ఈ రోజున జుట్టు కత్తిరించుకోవడం వలన డబ్బు కొరత ఎప్పటికీ ఉండదని నమ్ముతారు.వైవాహిక జీవితం, వ్యక్తిత్వంలో మెరుగుదల:శుక్రవారం శుక్రునికి అంకితం చేయబడిన రోజు అని నమ్మకం.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం



**గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం**
**ఇందులో భాగంగానే 10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం**
**లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి**
**ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు సాధించాము**
**రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించాము**
**భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు**
**సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు**
**ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**

**ములుగు ప్రతినిధి మార్చి 26** :తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణగా మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు.గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం బ్10,954 మంది గ్రామ పాలన అధికారులను ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలోసొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పోజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్ కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవా ల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనా లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు,రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం,జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్,రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో శనీశ్వరుడు వెండి పాదంతో సంచారం.. ఈ 3 రాశుల వారిపై డబ్బుల వర్షం

వేద జ్యోతిష శాస్త్రం ప్రకారం శనీశ్వరుడు త్వరలో మీన రాశిలోకి ప్రవేశించబోతున్నాడు. మార్చి 29 2025 నాడు శని మీన రాశిలోకి సంచరించటం వల్ల అన్ని రాశుల వారి జీవితం పైన ప్రభావం పడుతుంది. మీన రాశిలో కొన్ని రాశుల్లో శనీశ్వరుడు వెండి పాదాలపై నడుస్తాడు. దీని కారణంగా ఈ రాశులకు చెందిన వ్యక్తులు కెరీర్ , వ్యాపారంతో సహా ప్రతి రంగంలో ప్రయోజనాలను పొందవచ్చు. అటువంటి పరిస్థితిలో ఈ రోజు అదృష్ట రాశుల గురించి తెలుసుకుందాంహిందూ మతంలో శనీశ్వరుడిని కర్మ ప్రదాత, న్యాయ దేవుడు అని పిలుస్తారు. జ్యోతిషశాస్త్రంలో శనీశ్వరుడిని అత్యంత క్రూరమైన గ్రహంగా పరిగణిస్తారు. శనీశ్వరుడు ఒక రాశిలో రెండున్నర సంవత్సరాలు ఉంటాడు. శనీశ్వరుడు అత్యంత నెమ్మదిగా కదిలే గ్రహం. ప్రస్తుతం శనీశ్వరుడు తన సొంత రాశి అయిన కుంభ రాశిలో సంచరిస్తున్నాడు. వేదం జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మార్చి 29 చాలా ముఖ్యమైన రోజు కానుంది. ఈ రోజున, శని దేవుడి రాశిని మార్చుకోనున్నాడు.





**శనీశ్వరుడు మీన రాశిలోకి అడుగు**

మార్చి 29వ తేదీన శనీశ్వరుడు తన రాశిని మార్చుకుని కుంభ రాశి నుంచి మీన రాశిలోకి ప్రవేశించనున్నాడు. ఈ మీన రాశి దేవ గురువు బృహస్పతి అధిపతి. శనీశ్వరుడు మొత్తం నాలుగు పాదాలతో నడుస్తాడు. బంగారం, వెండి, రాగి, ఇనుము పాదాలలో నడుస్తాడు.మీన రాశిలో శనీశ్వరుడు ప్రవేశించడంతో.. ఈ మూడు రాశుల్లో ఆయన వెండి పాదంతో నడుస్తాడు. శనీశ్వరుడు వెండి పాదాలతో నడిస్తే ఈ రాశుల వ్యక్తుల విధి మారుతుంది. వీరు తమ వృత్తి,వ్యాపారంలో భారీ ప్రయోజనాలను పొందనున్నారు. 2025 సంవత్సరంలో శనీశ్వరుడు వెండి పాదంతో సంచరించే రాశులను గురించి తెలుసుకుందాం.వృషభ రాశి వృషభ రాశి వారికి శని వెండి పాదంతో సంచారం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ సమయంలో వృషభ రాశి వారికి ఆర్థిక ప్రయోజనాలు పొందనున్నారు. ఎప్పటి నుంచో తిరిగి రాణి డబ్బును తిరిగి పొందనున్నారు. ఆదాయంలో కూడా పెరుగుదల ఉండవచ్చు. పెట్టుబడి నుంచి లాభాలు పొందనున్నారు. ఉద్యోగస్తులు ప్రయోజనాలను పొందే అవకాశం ఉంది. వ్యాపారంలో కూడా లాభం పొందే అవకాశం ఉంది.కన్య రాశి కన్య రాశి వారికి శని దేవుడు వెండి పాదాలతో నడవడం శుభప్రదం. ఈ కాలంలో కన్య రాశికి చెందిన వ్యక్తులు ఆర్థిక లాభం పొందే అవకాశం ఉంది. ఉద్యోగస్తులకు మంచి ఆదాయం లభిస్తుంది. జీతం పెరగవచ్చు. ప్రమోషన్ రావచ్చు వ్యాపారులు వ్యాపారంలో మంచి లాభాలను పొందవచ్చు. సమాజంలో గౌరవం లభించ వచ్చు. ఈ సమయంలో వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది.మీన రాశి శనీశ్వరు డు కుంభ రాశి నుంచి మీన రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ సమయంలో శనీశ్వరుడు వెండి పాదాలను ధరించి ఈ రాశిలోకి అడుగు పెట్టడం మీన రాశి వారికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ సమయంలో, మీన రాశి వారికి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వీరు ఉద్యోగంలో పదోన్నతి , వ్యాపారంలో కొత్త అవకాశాలను పొందే అవకాశం ఉంది. ఈ సమయంలో మీన రాశి వారు డబ్బు ఆదా చేయడంలో విజయం సాధిస్తారు.

## మహిళల భద్రత విషయంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం



**హైదరాబాద్ :**హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలు ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. సికిం(దాబాద్ నుంచి మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో యువతిపై ఓ ఆగంతకుడు అత్యాచారం చేయబోగా అతని నుంచి తప్పించుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకేసింది ఆ యువతి. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనను దక్షిణ మధ్య రైల్వే తీవ్రంగా పరిగణించింది. మహిళల భద్రత విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.రైళ్లలో ప్రయాణిస్తున్న మహిళలకు అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించే విధంగా రైళ్లలో పానిక్ మోడ్ బటన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఈ బటన్‌ను నొక్కిన వెంటనే ఆ సమాచారం రైల్వే పోలీసులకు చేరుతుంది. వెంటనే రైల్వే పోలీసులు తక్షణ సాయం అందించి చర్యలు తీసుకుంటారు. దీంతోపాటు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు రైళ్లలో సైతం పెట్రోలింగ్ నిర్వహించి మహిళా ప్రయాణికుల భద్రతను పర్యవేక్షించనున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎంఎంటీఎస్ రైళ్లలో భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తాజాగా సమీక్ష జరిపారు. సికింద్రాబాద్ ఎంఎంటీఎస్ రైలులో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ప్రతి రైలులో ఒక రైల్వే పోలీస్ అధికారి ఉండాలని నిర్ణయించారు.మరోవైపు ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం 13 బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు.
ఇప్పటికే ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారిస్తున్నారు. నిందితుడి నుంచి తప్పించుకునే క్రమంలో కదులుతున్న రైలు నుంచే యువతి కిందకు దూకిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ యువతి యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## అప్సర హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించిన అప్సర అనే మహిళ హత్య కేసులో కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. 2023లో జరిగిన అప్సర హత్య కేసులో దోషికి రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. పెళ్లి చేసుకోవాలని అప్సర అడగడంతో పూజారి వెంకటసాయి కృష్ణ ఆమెను దారుణంగా హత్య చేసిన విషయం విదితమే.ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం కేంద్రంగానే ఇద్దరి మధ్య ప్రేమ మొదలైంది. ఆ ప్రేమ వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో 2023 జూన్ 3న కోయంబత్తూరు వెళ్దామని అప్సరను నమ్మించాడు వెంకటసాయి కృష్ణ. విమాన టికెట్లు కొనుగోలు చేశానని చెప్పాడు. నిజమేనని నమ్మిన అప్సర.. లగేజీ సహా ప్రయాణానికి సిద్ధమైంది.అప్సర వ్యక్తిగత పనిపై కోయంబత్తూరు వెళ్తోందని.. ఆమెను శంషాబాద్ వద్ద దింపివస్తానంటూ ఆమె తల్లికి వెంకటసాయికృష్ణ చెప్పాడు. ఆరోజు రాత్రి 8.15 గంటలకు సాయికృష్ణ, అప్సర కారులో సరూర్‌నగర్ నుంచి బయల్దేరారు. రాత్రి 10 గంటలకు శంషాబాద్ మండలం రాళ్లగూడలోని ఒక హోటల్‌లో భోజనం చేశారు. రాత్రి 11 గంటలకు సుల్తాన్‌పల్లిలోని గోశాల వద్దకు వెళ్లారు. అక్కడే కొంత సేపు గడిపారు. గోశాలలోని బెల్లం దంచే రాయిని ఆమె కంటపడకుండా అతడు కారులోకి చేర్చాడు.జూన్ 4న తెల్లవారుజామున 3.50 గంటల సమయంలో గోశాల సమీపంలోని నర్కుడలో ఓ ఖాళీ వెంచర్ వద్దకు చేరారు. ఆమె నిద్రలోకి



జారుకోగానే కారు సీటు కవర్‌ను ఆమె ముఖంపై అదిమి ఊపిరాడకుండా చేశాడు. ఆ తర్వాత బెల్లం దంచే రాయితో ఆమె తల వెనుక భాగంలో పదిసార్లు బలంగా బాదాడు. దీంతో ఆమె మృతి చెందింది. మృతదేహంపై కారు కవర్ కప్పాడు. అక్కడ్నుంచి సరూర్ నగర్‌లోని తన ఇంటి చేరుకుని, అక్కడే మృతదేహం ఉన్న కారును పార్క్ చేశాడు. ఏమీ తెలియనట్లుగా తనరోజువారీ కార్యక్రమాలు చేసుకుంటున్నాడు.రెండురోజులపాటు కారులో ఉన్న అప్సర మృతదేహాన్ని కవర్‌లో చుట్టి సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం సమీపంలోని మ్యాన్ హోల్‌లో పడేశాడు. దుర్వాసన వస్తుందంటూ ఎల్బీనగర్ నుంచి అడ్డా రీలీలను పిలిపించి.. రెండు ట్రక్కుల మట్టిని తీసుకొచ్చి మ్యాన్ హోల్‌ను కప్పి సిమెంట్‌తో పూడ్పించాడు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. విచారణ జరిపిన కోర్టు వెంకటసాయికృష్ణకు జీవిత ఖైదు శిక్ష తోపాటు రూ. 10 వేల జరిమానా, సాక్ష్యాలు తారుమారు చేసినందుకు మరో ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. మృతురాలి కుటుంబసభ్యులకు రూ. 10 లక్షల చెల్లించాలని కోర్టు ఆదేశించింది. కాగా, బాధితురాలు, దోషి ఇద్దరూ కూడా వివాహితులే కావడం గమనార్హం.

## సీనియర్ ఎమ్మెల్యేను పార్టీ నుంచి బహిష్కరించిన బీజేపీ

**బెంగళూరు:** కొద్దికాలంగా వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రముఖంగా వినిపిస్తున్న కర్ణాటక బీజేపీ సీనియర్ నేత బసనగౌడ పాటిల్ య త్నాల్ పై ఆ పార్టీ బుధవారంనాడు క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడ్డారనే కారణంగా 6 ఏళ్ల పాటు పార్టీ నుంచి బహిష్కరించింది. తక్షణం ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు ప్రకటిం చింది. పార్టీ పలుమార్లు హెచ్చరించినప్పటికీ వైఖరి మార్చుకోకపోవడంతో పార్టీ నుంచి ఆరేళ్ల పాటు



బహిష్కరిస్తున్నామని పేర్కొంటూ పార్టీ కేంద్ర క్రమశిక్షణా కమిటీ అధికారికంగా బసనగౌడ పాటిల్ యత్నాల్‌కు ఒక లేఖలో తెలియజేసింది.వివాదాలకు కేరాఫ్‌బసవగౌడ పాటిల్ యత్నాల్ కొద్దికాలంగా పదేపదే వివాదాల్లో చిక్కుకుంటున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన రన్యారావుపై ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్రపై కూడా ఆయన కయ్యానికి కాలుదువ్వారు. విజయేంద్ర అవినీతి, ఎడ్జెట్‌మెంట్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారంటూ విమర్శించారు.

## ఈ విషయాలు తెలిస్తే.. రాజకీయాలకు దండం పెట్టేస్తారు..




**హైదరాబాద్ :**భారతదేశంలో పేదవాడి దగ్గరినుంచి లక్షల కోట్లు కలిగిన ధనవంతుడి వరకు అందరి జీవితాలను ప్రభావితం చేయగలిగే శక్తి ఒక్క రాజకీయాలకు మాత్రమే ఉంది. రాజకీయ నాయకులు తలుచుకుంటే.. ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు అయిపోతాయి. అందుకే సినిమాల్లో స్టార్లుగా ఎదిగి.. వందల కోట్లు సంపాదిస్తున్న వాళ్లు కూడా రాజకీయాల్లోకి వస్తూ ఉన్నారు. కేవలం సినిమా వాళ్లే కాదు.. ప్రజల్లో కొద్దిగా పాపులారిటీ ఉన్నా చాలు కొత్త పార్టీ పెట్టేస్తున్నారు. దేశ వ్యాప్తంగా వారానికో కొత్త పార్టీ పుట్టుకు వస్తోంది. వీధికో రాజకీయ పార్టీ వెలుస్తోంది. వాటిలో కొన్ని ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తుంటే.. మరికొన్ని డిపాజిట్లు కూడా రాకుండా ఉనికిని కోల్పోతున్నాయి. మరి, ఎవరు పడితే వాళ్లు కొత్త పార్టీ పెట్టేస్తున్నారు కదా.. కొత్త పార్టీ పెట్టడం అంత సులభమా?.. కొత్తగా పార్టీ పెట్టాలంటే ఎలాంటి నిబంధనలు పాటించాలి?.. ఎంత ఖర్చు అవుతుంది?.. పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..రాజకీయ పార్టీ పెట్టడానికి నిబంధనలుభారతదేశంలో ఎవరైనా సరే కొత్తగా పార్టీ పెట్టాలనుకుంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను తప్పకుండా పాటించాలి. పార్టీ ఏర్పాటుకు సంబంధించిన ప్రాసెస్ మొత్తం జరుగుతుంది.

# అత్యాచార నేరంపై అలహాబాద్ హైకోర్టు జడ్జి వ్యాఖ్యలు సుప్రీం కీలక నిర్ణయం

**అలహాబాద్ :**మహిళ వక్షోజాలను తాకడం, పైజామా నాడా లాగడం అత్యాచార నేరం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా పెద్ద చర్చే నడుస్తుంది. దీనిపై పలువురు సీనియర్ లాయర్లు, మహిళలు ఘాటుగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో సుప్రీంకోర్టు స్పందించింది.అవును... మహిళ ఫ్యాంటు నాడా పట్టుకుని లాగడం, వక్షోజాలను తాకడం అత్యాచార నేరం కిందరు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రుల దగ్గర నుంచి, సామాన్యుల వరకూ మీడియా ముందు, సోషల్ మీడియా వేదిక స్పందిస్తున్నారు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా... దీనిపై కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి స్పందించారు. ఈ తీర్పు ఏమాత్రం సమ్మతం కాదని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టును కోరారు. ఇటువంటి తీర్పులతో సమాజంలో తప్పుడు సంకేతాలు, సందేశాలు వెళ్లే అవకాశం ఉందని అన్నారు.ఈ నేపథ్యంలో తాజాగా దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. ఇందులో భాగంగా... ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. ఈ సందర్భంగా... ఆ న్యాయమూర్తి



వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారం వ్యక్తం చేసింది.
ఇదే సమయంలో ఆ న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. అదేవిధంగా... ఈ వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.కాగా... కాగా... 2021 నవంబర్ లో ఉత్తర్ ప్రదేశ్ లోని కాస్ గంజ్ ప్రాంతానికి చెందిన 11 ఏళ్ల మైనర్ బాలిక తన తల్లితో కలిసి బంధువుల ఇంటి నుంచి గ్రామానికి నడుస్తూ వెళ్తోంది. ఈ సమయంలో అటువైపు బండిపై వస్తున్న అదే గ్రామానికి చెందిన యువకులు.. ఆమెను గ్రామంలో వదిలిపెడతామని చెప్పి బండి ఎక్కించుకున్నారు.మార్గమధ్యలో ఆమెను కిందకు దింపి.. ఆ చిన్నారి వక్షోజాలు పట్టుకుని.. కల్వర్టు కిందకు లాక్కెళ్లే ప్రయత్నం చేశారు! ఇదే సమయంలో ఆమె పైజామా నాడాలు కట్ చేసి ఫ్యాంటు కిందకు లాగే ప్రయత్నం చేశారు! ఈ సమయంలో బాలిక హాహాకారాలు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. దీంతో.. ఆ యువకులు అక్కడ నుంచి పారిపోయారు.దీంతో.. విషయం తెలుసుకొన్న బాలిక తల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిందితులపై కేసు పెట్టారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఈ సందర్భంగా.. జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా స్పందిస్తూ... నిందితులపై మోపబడిన ఆరోపణలు, కేసు వాస్తవాలు, ఈ కేసులో అత్యాచారయత్న నేరంగా పరిగణించబడవని అన్నారు.బాలికపై అత్యాచారయత్నం చేయాలని ప్రయత్నించడానికి, నేరం చేయడానికి వ్యత్యాసం ఉంటుందని వివరించారు! బాధితురాలి వక్షోజాలు తాకారు, పైజామా నాడాలు కట్ చేసి, ఆమెను కల్వర్టు కిందకు లాగేందుకు ప్రయత్నించారే తప్ప.. ఆమెపై వారు అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారని చెప్పే సాక్ష్యాలు లేవని అన్నారు! దీంతో.. ఈ వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి!

# దారుణం చేయని తప్పుకు 46 ఏళ్ల జైలు శిక్ష



**జపాన్ :**జపాన్‌లో ఒక విషాదకరమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇవావో హకమాడ అనే వ్యక్తి చేయని నేరానికి ఏకంగా 46 ఏళ్ల పాటు కటకటాల వెనక గడిపాడు. చివరకు న్యాయం గెలిచి అతడు నిర్దోషిగా విడుదల కావడమే కాకుండా కోర్టు అతడికి భారీ నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది.1966లో ఇవావో హకమాడ అనే వ్యక్తి ఒక సోయాబీన్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లో ఉద్యోగంలో చేరాడు. అదే సమయంలో ఆ ప్లాంట్ యజమాని, అతని భార్య , ఇద్దరు పిల్లలు వారి ఇంట్లోనే దారుణంగా కత్తిపోట్లకు గురై హత్య చేయబడ్డారు. ఈ కేసులో పోలీసులు హకమాడను అనుమానించి, తప్పుడు సాక్ష్యాలను సృష్టించి అతడిని అరెస్టు చేశారు.పోలీసులు కోర్టులో సమర్పించిన తప్పుడు సాక్ష్యాల ఆధారంగా, హకమాడను దోషిగా నిర్ధారిస్తూ మరణశిక్ష విధించారు. అయితే దాన్ని యావజ్జీవ శిక్షగా తర్వాత మార్చారు. ఆ తర్వాత అతను దాదాపు నాలుగున్నర దశాబ్దాల పాటు జైలు జీవితం అనుభవించాడు. ఈ సుదీర్ఘ కాలంలో అతను తాను నిర్దోషినని మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోలేదు.అయితే కాలం గడిచే కొద్దీ ఈ కేసులోని లొసుగులు బయటపడటం మొదలైంది. పోలీసులు సృష్టించిన సాక్ష్యాలు నమ్మదగినవి కావని తేలింది. దీంతో హకమాడ తరపు న్యాయవాదులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత హకమాడ నిర్దోషి అని కోర్టు తేల్చి చెప్పింది.అన్యాయంగా 46 ఏళ్లు జైలు జీవితం అనుభవించిన హకమాడకు న్యాయం ఆలస్యంగానైనా దక్కింది. కోర్టు అతడికి దాదాపు ?12 కోట్ల (సుమారు 1.157 బిలియన్ జపనీస్ యెన్) నష్టపరిహారం చెల్లించాలని పోలీసులను ఆదేశించింది. చేయని తప్పుకు ఇంత సుదీర్ఘ కాలం శిక్ష అనుభవించిన ఒక వ్యక్తికి ఈ పరిహారం కొంత ఊరటనిస్తుందని భావించవచ్చు.ఈ ఘటన న్యాయ వ్యవస్థలో చోటు చేసుకునే పొరపాట్లను , వాటి వల్ల ఒక వ్యక్తి జీవితం ఎలా నాశనమవుతుందో తెలియ జేస్తుంది. తప్పుడు దర్యాప్తు ,
సాక్ష్యాల వల్ల ఒక నిర్దోషి ఎన్ని సంవత్సరాలు బాధపడాల్సి వస్తుందో ఈ ఉదంతం కళ్లకు కట్టి నట్లు చూపిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉంది.

# ఇరాన్ భూగర్భ క్షిపణి నగరం వీడియోతో ఎవరికి వార్నింగ్

**అమెరికా:**ఇటీవల యెమెన్ లోని హూతీలపై అమెరికా భీకర స్థాయిలో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూతీ తిరుగు బాటుదారుల చర్యలను ఇరాన్ తో ముడిపెడుతూ హెచ్చరికలు జారీ చేశారు. ఇందులో భాగంగా... తదుపరి దాడులకు పాల్పడితే టెహ్రాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.దీంతో... ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. యెమెన్ కు చెందిన హూతీలు తాము చెప్తే దాడులు చేయడం లేదని.. ఆ విషయంలో వారి కారణాలు వారికి ఉండొచ్చని.. ఎవరైనా తమ జోలికి వస్తే మాత్రం ఊరుకోమని.. టెహ్రాన్ పై ఆరోపణలు చేస్తే.. అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగులుతుందని హెచ్చరించారు.ఇదే సమయంలో.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ స్పందిస్తూ.. అమెరికాతో పరోక్షంగా చర్చలకు తాము సిద్ధమేనని సంకేతాలు ఇచ్చారు. ఇదే సమయంలో..



ఇరాన్ విషయంలో ప్రత్యర్థుల వైఖరిలో మార్పు రానంతవరకు ప్రత్యక్ష చర్చలకు ఛాన్స్ లేదని తేల్చి చెప్పేశారు. ఈ సమయంలో నెట్టింట ఓ వీడియో ప్రత్యక్షమైంది. ఇది ఇరాన్ భూగర్భ నగరం!అవును... ఇరాన్ తన ఆయుధ సామర్థ్యాన్ని తెలియజేస్తూ ఓ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో క్లిప్ లో అత్యాధునిక క్షిపణులను ప్రదర్శించింది. ఇరాన్ సాయుధ బలగాల అధిపతి హెూస్సెనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ఏరోస్పేస్ కమాండర్ అమీర్ అలీ ఈ సొరంగ మార్గంలో వాహనంపై ప్రయాణిస్తు.. ఆయుధాలను వీక్షిస్తున్న దృశ్యాలు ఉన్నాయి.ఇదే సమయంలో.. ఈ వీడియోలో ఖైబర్ షేకాన్స్, సెజ్జిల్స్, ఘద్రహాస్, హజ్ ఖాసిమ్స్, పవేహ్ ల్యాండ్ అటాక్ క్షిపణులు ఉన్నాయి. దీనిలో అత్యంత పొడవైన సొరంగాలు, గుహలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా స్పందించిన నిపుణులు... ఒకవేళ ఏవైనా భద్రతా పరమైన ఉల్లంఘనలు జరిగితే తీవ్ర పరిణామాలను చవిచూ డాల్సి పరిస్థితి ఇక్కడ ఉందని చెబుతున్నారు.కాగా... ఇరాన్ అణుఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్.. రెండు నెలల గడువు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ వీడియో బయటకు రావడం గమనార్హం.

# ఈవీఎంలనే వైసీపీ ఇప్పటికీ నమ్ముకుంటోందా




**అనంతపురం:**ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల వల్ల మాల్ ప్రాక్టీసింగ్ కి ఆస్కారం ఎంత మేరకు ఉంది అన్నది ఒక చర్చ. ఆ సంగతి పక్కన పెడితే గత రెండు దశాబ్దాలకు పైగా ఈవీఎంలతోనే దేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజల ఆలోచనలనకు అనుగుణంగా తీర్పులు వస్తున్నాయి.అవినీతి స్కాములు పెద్ద ఎత్తున జరిగాయని కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ వన్ టూ సర్కారు మీద విపరీతమైన ఆగ్రహంగా 2014లో బీజేపీకి జనాలు పట్టం కట్టారు. అలాగే దేశంలో చాలా చోట్ల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మనోభావాలకు అనుగుణంగానే ఫలితాలు ప్రతిబింబించాయని అంతా అనుకున్నారు.ఇక 2019లో చంద్రబాబు ఓటమి తరువాత ఈవీఎంలని మొదట నింద వేసినా తాజాగా నిండు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఆనాటికి ఓటమికి తానే కారణం అని చెప్పుకున్నారు. దాని కంటే ముందు ఈవీఎంలను బయటకు అన్నా పార్టీలో లోపాలను కూడా గుర్తించి సరిచేసుకున్నారు. పొత్తులను గట్టిగా చేసుకున్నారు.వ్యతిరేక వర్గాలను అనుకూలం చేసుకున్నారు. పార్టీని గాడిలో పెట్టుకున్నారు. ఇవన్నీ చేయకపోతే 2024లో టీడీపీకి విజయం దక్కేదా అన్న చర్చ ఉంది. అంటే ఓటమి నుంచి గుణపాఠాలు ఏ పార్టీకైనా అవసరం అన్నదే ఈ పరిణామాలు తెలియచేస్తున్నాయి.అలాంటిది వైసీపీ మాత్రం ఈవీఎంలనే ఇంకా నమ్ముకుని కూర్చుంది అని అంటున్నారు. తమ అయిదేళ్ళ పాలన మీద జనాలకు ఎక్కడ వ్యతిరేకత ఉందో ఏ వర్గాలు తమకు దూరం అయ్యాయో అన్న గ్రహింపు దాని మీద ఆత్మ విమర్శతో పాటు సరైన సమీక్ష చేయకుండా ఈవీఎంల మీద నెపం పెట్టి ఎంత కాలం గడుపుతారు అన్న చర్చ వస్తోంది.ఇదంతా ఎందుకు అంటే అనంతపురం జిల్లాలోని రాప్తాడుకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటన చూస్తే ఈవీఎంల వల్లనే తాను ఓడాను అని గాఢంగా నమ్ముతున్నట్లుగా ఉందని అంటున్నారు.నిజానికి చూస్తే ఏపీలో ఎన్నికలు అన్నవి పూర్తి అయి ఏకంగా పదకొండు నెలలకు దగ్గర పడుతోంది. మరో నెల గడిస్తే ఏడాది అవుతుంది. మరి ఇప్పటికీ ఈవీఎంలదే తప్పు తప్ప మాది కాదన్నట్లుగా వైసీపీ నేతల తీరు వైఖరి ఉందని అంటున్నారు. దీని వల్ల వైసీపీ ఆత్మ విమర్శ చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది అని అంటున్నారు.ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారు కాబట్టే తాము ఓటమి చెందము తప్పించి తమ తప్పు లేదని వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని అంటున్నారు. టీడీపీ ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గం గెలవడానికి ఏకైక కారణం ఈవీఎంలే అని ఆయన మీడియా ముందు నమ్మకంగా చెబుతున్నారు.పరిటాల సునీత 2024 ఎన్నికల్లో విజేత కావడానికి ఏకైక కారణం ఈవీఎంలే అని ఆయన అంటున్నారు. ఆమె ఈవీంలను నమ్ముకోబట్టే సామాన్యులకు విలువ ఇవ్వదని హాట్ కామెంట్స్ చేశారు. అలా ఈవీఎంలపై ఆమెకున్న విశ్వాసాన్ని కాపాడుతుందని సెటైర్లు పేల్చారు. ఇక సునీతకు ఈవీఎంలను కొనడానికి తగినంత డబ్బు ఉన్నందున ఆమె ప్రజలతో ఉండాల్సిన అవసరం లేదని ఆలోచిస్తున్నారని ప్రకాష్ రెడ్డి సీరియస్ కామెంట్స్ చేశారు.
మరి ఏపీ ప్రజలు 2024 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు కేవలం ఈవీఎంల మహిమేనా అదే వైసీపీ నేతల నమ్మకమా అన్న చర్చ అయితే వస్తోంది. వైసీపీని జనాలు ఓడించడం వెనక ఈవీఎంలే తప్ప జనాల వ్యతిరేకత వారి అభిప్రాయాలు ఎక్కడా లేవని ఈ రోజుకీ వైసీపీ నమ్ముతోందా అన్నది కూడా అంతా ఆలోచి స్తున్నారు.అయితే ఇప్పటికే పుణ్య కాలం గడచిపోతోంది. ఇక ఈవీఎంలపై నిందలు వేయడం కూడా వారికి వైసీపీకి మేలు చేయదని అంటున్నారు. మరో వైపు చూస్తే 2019లో వైసీపీ విజయానికి కూడా ఈవీఎంలే కారణమా అని టీడీపీ మద్దతు దారులు రివర్స్ లో విమర్శలు చేస్తున్నారు.ఇక రాప్తాడుతో పరిటాల ఫ్యామిలీకి చాలా అనుబంధం ఉందని గతంలో కూడా ఆమె గెలిచారు అన్నది మరచిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా ఈవీఎంలదే తప్పు అని చెప్పుకుంటూ పోతే వైసీపీకే నష్టం తప్ప మరేమీ కాదని అంటున్నారు అంతా.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నిమ్స్ ఆసుపత్రి ప్రముఖ గుండె వైద్య విపుణులు డాక్టర్ అమ్రేష్ కృతజ్ఞతలు తెలిపిన పులిమామిడి మాజీ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్



**నారాయణపేట జిల్లా :** ఉట్కూరు మండలం మండలంలోని మరియు డాక్టర్ గోపాల్ , వారి వైద్య బృందం నేతృత్వంలో డాక్టర్ల సంయుక్త సౌజన్య సహకా రముతో పూజారి అనిల్ కుమార్ 19 సంవ త్సరాల యువకుడికి గుండె మార్పిడి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతముగా చేయడం చాలా హర్షనీయం అభినందనీయం మూడు నెలల పైచిలుకు ఆ యువ కుడికి డాక్టర్లు వారి పర్యవేక్షణలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి కంటికి రెప్పలా కాపాడి మార్చి 8వ తేదీన గుండె మార్పిడి శస్త్ర చికిత్స విజయ వంతముగా చేసి పునర్జన్మ ప్రసాదించి చరిత్ర సృష్టిం చిన డాక్టర్లకు కృతజ్ఞతలు . గుండె వ్యాధితో బాధపడుతున్న అనిల్ కుమార్ ఆరోగ్య పరిస్థితి విషమించడం గమనించి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్న సమయంలో వారికి నేను మనోధైర్యాన్ని కల్పించి అనిల్ కుమార్ ను నిమ్స్ ఆసుపత్రిలో డిసెంబర్ మూడో తేదీన అడ్మిట్ చేయించడం జరిగినది . 35 లక్షలు రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ వో సి గౌరవ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారి నుండి తీసుకొని గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేయించడం జరిగినది . మన గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారు కూడా పూర్తిగా సహాయ సహకారాలు అందించారు వారికి మరి ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా పూర్తిగా ఆర్థిక సాయం లభించడం అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. గుండె మార్పిడి విజయవంతమై నేడు ఆరోగ్యంగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవుతున్న శుభ సందర్భంగా నా జీవితానికి సంతృప్తి కలిగించిన రోజు ఏదైనా ఉందంటే అది ఇదే రోజు. మరి అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూసినప్పుడు మరీ మరీ నాకు సంతృప్తిని కలిగించింది

## బెట్టింగ్ యాప్స పై అప్రమత్తంగా ఉండాలి



**డోర్నకల్ :** ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, గేమ్స్లో యువత అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ సీఐ రాజేష్ అన్నారు. డోర్నకల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ముఖ్యంగా కొందరు ఇంజనీరింగ్ చదువుతున్న యువకులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ బారిన పడి పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకొని, అప్పుల పాలై, వ్యసనాలకు అలవాటు పడి ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలకు, తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలినస్తున్నారన్నారు. యువకులు ఇలాంటి బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండి తమ ఆలోచన విధానాలను మార్చుకొని దూరంగా ఉండడమే మంచిదన్నారు. తల్లిదండ్రులు దూర ప్రాంతాల్లో ఉంటూ చదువుకుంటున్న వారి కుమారులకు డబ్బులను ఇష్టారీతిన పంపవద్దని, అలాగే బ్యాంకులకు సంబంధించిన డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్స్ ఇవ్వవద్దని వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. యువకులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుతూ ఉద్యోగాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సీఐ కోరారు.

## వైద్య ఆరోగ్యశాఖలో నేటి నుంచి బయోమెట్రిక్ హాజరు



**నిర్మల్ :**జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఆదేశాల మేరకు జిల్లాలో రేపటి నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల లో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. గతంలోనే అన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా హాజరును పర్యవేక్షిం చడం జరిగిందని అయితే సాంకేతిక ఇబ్బందుల వల్ల బయోమెట్రిక్ మరమ్మత్తుల వల్ల కొంతకాలంగా కొన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ పనిచేయలేదని తెలిపారు. వాటన్నిటిని కూడా మరమ్మత్తులు చేయించి అవసరమైన చోట కొత్త వాటిని బిగించి ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ హాజరును రేపటి నుంచి అమలు చేస్తున్నట్టు తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) డిమాండ్**



**మద్దూరు, (మార్చి 26) :** మద్దూరు మండలం నందిపాడు, పల్లెర్ల గ్రామ శివార్లలో సోమవారం సాయంత్రం వడగండ్లతో కూడిన వర్షానికి నష్టపో యిన రైతాంగానికి నష్టపరి హారం చెల్లించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం మద్దూరు మండల కమిటీ అధ్యక్షులు బండమీది రాములు ఆధ్వర్యంలో నష్టపోయిన రైతు పొలాలను నందిపాడు, పల్లెర్ల గ్రామ శివార్లలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దూరు సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నర్సింలు, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి నారాయణ మాట్లాడుతూ నందిపాడు పల్లెర్ల గ్రామాలలో దాదాపు 150 ఎకరాలలో వరి పంట వడగండ్లకు నష్టపోవడం జరిగిందన్నారు.రైతులు అనేక కష్టనష్టాలకోర్చి ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు తీసుకువచ్చి తమ పొలాలలో వరి, కీరదోస వేయడం జరిగింది. 15 రోజులు అయితే పంట చేతికి వస్తుంది అనుకునే సందర్భంలో వర్షంతో పాటు వడగండ్లు కురవడంతో రైతులు నష్టపోయారన్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి వారికి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి నరసింహులు రైతు సంఘం మండల నాయకులు బోడు కిష్టప్ప, బి ఆంజనేయులు, నందిపాడు గ్రామ రైతులు గొల్ల గంగప్ప, డి మైపాల్ , రాజు, మద్దూరు గుండప్ప, మదరప్ప, మొగులమ్మ, పెద్ద చెన్నప్ప, పీర్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘాఏర్పాటుచేయాలి



**సిద్ధిపేట :** కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారు, సిద్దిపేట ఏసిపి మరియు సిద్దిపేట వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, ఇన్స్పెక్టర్లతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి (2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి. సీఐలను, అడిగి తెలుసుకున్నారు ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాగంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాఈ సందర్భంగా కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూలి ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలి, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి. నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి, కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. సీసీటీఎంఎస్ డాటా ప్రతిరోజు మానిటర్ చేయాలి, నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి, 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నాన్ బేలబుల్ వారెంట్సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల కొలతలు ఇచ్చిన విద్యార్థులు



**ఉట్కూర్ మండలం :**ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామ ంలో ప్రాథమిక పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న సమకూ రుస్తున్న ఏక రూప దుస్తుల కొలతలు ఈరోజు కొత్త పల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థుల కొలతలు తీసుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్ ఉపాధ్యాయులు నరసిం హారాజు, శ్వేత అదేవిధంగా దర్జీలు కుట్టే టైలర్స్ వెంకటేశ్వరమ్మ,భాగ్యమ్మ,కావేరి వీళ్లకు అప్పగించడం ,జరిగింది.ఈ కార్యక్రమం లో విలేజ్ బుక్ కీపర్ అశోక్ పాల్గొనడం జరిగినది.

## నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్:**-జిల్లా బుధవారం సాయంత్రం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించారు. హౌస్ డిజైన్, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలను చేసారు. నిర్మాణ నాణ్యతను మెరుగు పరచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్. మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదవారికి ఇండ్లను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. అన్ని మండలాల్లో నిర్మించ తలపెట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కొనసాగుతోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం ఎంపీ డివో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణ పరిధిలో ఆస్తిపన్ను వసులును వందశాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ కు ఈనెల 31 వరకు గడవు ఉన్నందున దస్తుదారులు 25 శాతం లబ్ధి పొందేలా ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక రీచ్ లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్:**-పట్టణంలోని బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. వివిధ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా అన్ని పండుగలను కలిసికట్టుగా సహోదర భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల సారం ఒకటేనని, ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. సమాజ సేవ, దయాగుణం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట్ జిల్లా :**నారాయణపేట జిల్లా కేంద్రంలోని జామా మసీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .ముస్లిం లు జరుపుకునే పండుగలలో అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ పంగడ అని నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకు టారు అని అన్నారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా ప్రజలంతా కులా మతాలకతీతంగా తమ పండుగలను సోదర భావంతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లింగయ్య, సిఐ శివ శంకర్, తఖి చాంద్,అమీరోద్ధిన్, దస్తగిరి చాంద్, తఖీ,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైనా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్




**నారాయణపేట్ జిల్లా :**నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం క్యాతంపల్లి మరియు బాపనపల్లి గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ రైతు చట్టాలు, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి మరియు చట్టపరమైన హక్కులను నిర్వహించడానికి 1987 చట్టపరమైన సేవల అధికార చట్టం ప్రకారం జాతీయ న్యాయ సేవల అథారిటీ (%చీూూూూ%) ఏర్పాటు చేయబడింది అని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ మరియు సీనియర్ అడ్వకేట్ కలప్ప మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు తెలిపారు ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయీ. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయం పై దృష్టి పెట్టాలని చిన్న సన్న కారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు చేపలు పట్టుపురుగులు వగైరా పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడుకోవాగలము అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలుచుకునే అవకాశం ఉంటుందనిఅన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు మరియు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లు అయితే నష్టం జరిగినప్పుడు మీరు సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చని తెలిపారు. జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని సూచించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చుఅన్నారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్స్) మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ మరియు సీనియర్ అడ్వకేట్ కలప్ప, వ్యవసాయ విస్తీర్ణ అధికారి గోపాల్, పంచాయత్ సెక్రెటరీస్ బిందు,శ్వేతా గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ ఉన్నత అధికారులకు భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత

**నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ కి బిఐఎస్ బ్రోచర్ అందజేత**

**బిఐఎస్ ఆర్గనైజర్: ఎన్. ప్రవీణ**



**షాద్ నగర్ మార్చ్,26** :ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధి కారులకు బి ఐ ఎస్ ఆర్గనైజర్ శ్రీమతి ప్రవీణ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు, వాహనాలు, పరికరాలు పనిముట్లు, తినుబండారాలు, ఆహార ఉత్పత్తులు, వంట నూనెలు ఆభరణాలు, వస్త్రములు, మందులు, ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర తయారీ తేదీ కాలపరిమితి వారంటీ, గ్యారెంటీ మొదలగు అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, నాగర్ కర్నూల్ వినియోగదారుల మండలి ఆర్గనైజర్ ప్రవీణ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి సభ్యులు బంకల రవీందర్, ప్రవీణ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి అత్యంత పవిత్రమైన ఆలయం

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్

**శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న**



**షాద్ నగర్ మార్చ్26:** స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో నూతనంగా పున ప్రారంభించిన మహిమా న్వితం గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాల యం ప్రారంభోత్సవానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేరళ శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. బుధవారం అంగరంగ వైభవంగా నందిగామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి యాదవా చారి, ఈట గణేష్, జిల్లెల్ల వెంకట్రెడ్డి, శ్రవణ్ పట్వారి, బాతుక లక్ష్మయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే అంజన్న వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులను మాజీ ఎమ్మెల్యే అంజన్న అందుకున్నారు. అయ్యప్ప భక్త సమాజం ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది నేడు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అంజన్న పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు ఇది ఒక వరమని ఆయన తెలిపారు.

## నందిగామ అయ్యప్ప స్వామీ దేవాలయాన్ని దర్శించుకున్న

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్ మార్చ్ 26:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్న విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామీ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని స్వామీ వారిని కోరుకోవడం జరిగింది.నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారు తంత్రి రావడం భక్తులకు ఎంతో సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,చేగు సుధాకర్, కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, మల్ చలం మురళి,చౌదరి గూడ మండల అధ్యక్షులు గడ్డమిది రాజు,బాల్ రెడ్డి, చెట్ల వెంకటేష్,బోయ అశోక్,రంగన్న గౌడ్, అనిల్ గౌడ్ స్వామీ, శ్రీనివాస్ చారి,శ్రీరామ్ రెడ్డి, బంటారం వెంకటేష్ గౌడ్,సుమన్ గౌడ్,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు

## నవోదయ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి



**పినపాక :**తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా లో జనవరి లో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి సాలేంద్ర ప్రీతమ్ యాదవ్ 6వ తరగతి కి నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం జరిగిందని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు విద్యార్థిని పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించారు. ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించారని విద్యార్థి మరింత గా కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థిని సత్కరించారు. విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఎండి ఖాదర్, డైరెక్టర్లు ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి , బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సింగరేణి బిసి ఉద్యోగుల సంఘం లైజన్ ఆఫీసర్ గా పెద్దమల్ల వీరభద్రరావు నియామకం పట్ల బీసీ ఉద్యోగులు హర్షం





**మణుగూరు :**మణుగూరు ఏరియా సింగరేణి బి సి ఉద్యోగుల సంక్షేమ సంఘం లైజన్ ఆఫీసర్‌గా నియమితులైన కొండాపురం గని ప్రాజెక్ట్ అధికారి పి వీరభద్ర రావు గారిని ఘనంగా సత్కరించిన ఏరియా సింగరేణి బీసీ ఉద్యోగులు. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా బీసీ ఉద్యోగుల సంఘం లైజన్ ఆఫీసర్ గా నియమితులైన కొండాపురం ప్రాజెక్ట్ అధికారి పెద్ద మల్ల వీరభద్రరావుని ఏరియా బీసీ ఉద్యోగులు పీవీ కాలనీ ఇల్లందు క్లబ్ లో పుష్పగుచ్చం ,శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం మణుగూరు ఏరియా అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా పదకొండు ఏరియా లలో లైజన్ ఆఫీసర్ ల నియామకం చేపట్టడం శుభసూచకం అని రాబోయే రోజులలో బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రోస్టర్ సైకిల్ ప్రకారం న్యాయము జరుగుతుందనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఏరియా బిసి సంఘం లైసన్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వీరభద్రరావుకి శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహీత వీరభద్ర రావు మాట్లాడుతూ... బీసీ లు ఐక్యతగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి తోటి బీసీ ఉద్యోగికి సహాయం చేయాలని అవసరమైనచో లైజన్ ఆఫీసర్ కి తెలియపరచి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. మణుగూరు ఏరియా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా బీసీ సంఘం ఏరియా అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ , మణుగూరు ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి శ్రీనివాస చారి ,పీకే ఓసి ప్రాజెక్టు మేనేజర్ కె సురేష్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాసరావు,, బీసీ సంఘం నాయకులు కోడి కృష్ణమూర్తి, షేక్ అబ్దుల్ రవూఫ్, వల్లూరి వెంకటరత్నం, ఎండి షాబుద్దీన్, సాయిల సురేష్, సర్వర్ నబి,ఆవుల నాగరాజు, కృష్ణారావు, కోడిశ్రీనివాస్,నరేష్,వంశీ, సిస్టర్ పద్మావతి, ఎండి అమీనుద్దీన్, యాకుబ్ పాషా, బొడ్డు సంతోష్ చరణ్, రామకృష్ణ, శివకుమార్, జంపాల శ్రీనివాస్, జానకి ప్రసాద్,ఉపేందర్, ఇందూరి శంకర్, సేపూరి సుధాకర్, షేక్ మెహబూబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాకోరులకు కొమ్ము కాస్తున్న కార్పొరేషన్ అవినీతితో అన్యాక్రాంతం చేసిన భూమి

**భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న బిల్డర్స్**



**హనుమకొండ :**భూమి కాపాడాలని, భూమిలో ఇంటి నిర్మాణ అనుమతుల ఇవ్వరాదని గత మూడు సంవత్సరాలుగా వరంగల్ మహానగర కార్పొరేషన్ కు పలుమార్లు విన్నవించుకున్న సాయిని నరసింహయ్య.భూమిని కబ్జా చేయడానికి యత్నిస్తున్న నైసోన్, జెర్సోన్, బిల్డర్లు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, వరంగల్ మున్సిపల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్, హన్మకొండ జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ లపై హై కోర్టులో రిట్ దాఖలు చేశారు. మున్సిపల్ అధికారులు, గత ప్రభుత్వ పాలకుల అవినీతి ముందు అన్ని పిర్యాదులు బుట్ట దాఖలు. హై కోర్టును లెక్కచేయని వైనంభూమి రక్షణ కొరకు పెట్టిన గోడను కూల్చివేసిన మున్సిపల్ అధికారులుభూమిని కాపాడుకోవడానికి ఆమరణ నిరహార దీక్షనే శరణ్యం అంటున్న సాయిని నరేందర్..ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, మీడియా ప్రగతిశీలవాదులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారులోని జవాహార్ కాలనీలోని సర్వే నంబర్ 27 లో 2010 లో నేను సాయిని నరేందర్, సాయిని నరసింహాయ్య కుటుంబ సభ్యులు, స్నేహితులం కలిసి 2310 చదరపు గజాల ఇంటి స్థలం కొనుగోలు చేసినారు. అప్పటి నుండి అట్టి స్థలం వారి స్వాధీనంలోనే ఉంది. వీరి భూమికి దక్షిణాన తాల్లపెల్లి నోవా (రిటైర్డ్ ఎం ఆర్ ఓ) కు గల ఇంటి స్థలం నోవా పాలి వారితో కోర్టులో దావా నడుస్తుంది. అట్టి దావా 15 ఏండ్లుగా కోర్టులో నడిచి గత నెలలో తుది తీర్పు వచ్చింది. నోవా కోర్టు తీర్పు వచ్చే వరకు వారి భూమి మొత్తం భూ కబ్జాదారులచే అన్యాక్రాంతమైనది. నోవా ప్రక్కన ఉన్న భూమితో పాటు నరేందర్ భూమిని కూడా కబ్జా చేసినారు. ఇట్టి కబ్జాపై వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు, హన్మకొండ జిల్లా కలెక్టర్ కు 2022 నుండి 2025 వరకు సాయిని నరసింహయ్య పలుమార్లు పిర్యాదు చేసినాము. అధికారులు స్పందించకపోవడంతో భూ కబ్జాకోరుల నుండి వారి భూమి రక్షణ కోసం 2023 లో హై కోర్టును ఆశ్రయించడమైంది. ఆ హై కోర్టు రిట్ పిటిషన్ కు భూ కబ్జాకోరులు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి లు కౌంటర్ కూడా దాఖలు చేసినారు. నేటికీ అట్టి రిట్ పిటిషన్ తెలంగాణ హై కోర్టులో పెండింగ్ లో ఉంది. బాధితులు పిర్యాదులు చేసిన ప్రతిసారి కమీషనర్ సహా ఆయా విభాగాల అధికారులు బదీలపై కొత్తగా వచ్చామని, మేము పరిశీలిస్తామని దాటవేస్తూ వచ్చినారు. ఎంతమంది కమీషనర్లు మారినా బాధితుల సమస్య జటిలమవుతుంది కానీ పరిష్కారమవడం లేదు.వారి భూమిలో ఎలాంటి ఇంటి నిర్మాణాల అనుమతులు ఇవ్వరాదని మొదట రెండు అనుమతులు ఇచ్చినప్పుడు వరంగల్ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చినా ఫలితం లేదు. వినతి పత్రం ఇచ్చిన తర్వాత కూడా మరో ఏడు (7) ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చినారు. వీరు అభ్యంతరం తెలియజేస్తున్నా కూడా ఇంటి పత్రాలను పరిశీలంచకుండా మీరు ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు ఎందుకు ఇస్తున్నారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించినా ఫలితం లేదు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ఎవరికైనా ఇంటి నిర్మాణ అనుమతులు ఇస్తామని మున్సిపల్ అధికారులు తెగబడిన సమాధానం ఇస్తున్నారు. ఈ విధంగా వారి స్థలాన్ని కబ్జా చేసి కొంతమేరకు ఇళ్ల నిర్మాణం చేయడమే కాకుండా వారి భూమిని రోడ్డు క్రింద చూపుతున్నారని, వారి భూమిలో రోడ్డు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని కూడా అట్టి రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని మార్చి 10 న మున్సిపల్ కమీషనర్ కు పిర్యాదు చేసినారు. వారు పిర్యాదు చేసిన తర్వాత కూడా భూమిలో అక్రమంగా సి సి రోడ్డు నిర్మాణం చేసినారు. వారి భూమిని రక్షించుకోవడానికి వేరే మార్గం లేక వారి భూమికి అడ్డంగా ప్రహారీ గోడ నిర్మించుకున్నారు. ప్రహారీ గోడ నిర్మాణం జరుగుతున్న సేపు భూ కబ్జాదారుల గ్యాంగ్ ఎన్నో బెదిరింపులు చేసారు. పోలీసులకు పిర్యాదు చేసి బెదిరించినారు. మున్సిపల్ అధికారులచే బెదిరింపులకు పాల్పడినారు. వారి భూమి రక్షణ కోసం పెట్టిన గోడను వరంగల్ మహానగర మున్సిపల్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు ఇవ్వకుండా బుధవారం ఉదయం కూల్చివేసినారు. గత మూడు సంవత్సరాలుగా వారి భూమి రక్షణ కోసం, అక్రమ ఇంటి అనుమతులు రద్దు చేయాలని ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా స్పందించని వరంగల్ మహానగర మున్సిపల్ అధికారులు వారి భూమి రక్షణ కోసం గోడ నిర్మాణం చేసిన 24 గంటలలోనే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దుర్మార్గంగా కూల్చివేసినారు. మున్సిపల్ అధికారులు ఒక వర్గం ఫిర్యాదులపై మౌనం తీరు, ఒక వర్గం ఫిర్యాదులపై స్పందన తీరు చూస్తుంటే వీరు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు అవగతమవుతుంది. వరంగల్ మహానగరంలో ఎన్నో అనుమతిలేని ఇండ్లు, బిల్డింగ్ లు ఉన్నాయి. అట్టి ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి ఇంటి పన్ను కూడా వసూలు చేస్తున్న అధికారులు భూమి రక్షణ కోసం మూడు ఫీట్ల ఎత్తు నిర్మించిన గోడను మాత్రం నిర్మాణ అనుమతి లేదని వెంటనే కూల్చివేసిననారు. భూ కబ్జాకోరుల నుండి, అవినీతి అధికారుల నుండి మా భూమిని రక్షించుకునే మార్గం కానరావడం లేదని మా భూమిని ఆక్రమించిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని మా భూమిని రక్షించుకోవడానికి మాకు ఆమరణ నిరాహార దీక్ష తప్ప వేరే మార్గం కనపడడం లేదని సాయిని నరేందర్, నర్సింహయ్య లు తెలుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కె సి ఆర్ కన్నా ముందు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణా రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన నేను నేడు నా భూమిని భూ బకాసురుల నుండి రక్షించుకోవడానికి వరంగల్ మహానగర మున్సిపల్ ప్రధాన కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని తెలిపారు. మా న్యాయ పోరాటానికి ప్రజా సంఘాల వారు, సామాజిక ఉద్యమకారులు, ప్రగతిశీలవాదులు, న్యాయవాదులు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నాం

**-రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది**

**- ప్రభుత్వం ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు**



**పినపాక :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన తెలంగాణ జన సమితిని బలోపేతం చేస్తున్నామని, పూర్తిస్థాయిలో మండల కమిటీతోపాటు గ్రామ కమిటీని నియమిస్తున్నట్లుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో టీజేఎస్ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. డిసెంబర్ మూడో తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ రాక్షసి రాక్షస పాలన అంతమైందని, మిత్రపక్షాలతో కలుపుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభమైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి రికార్డు సృష్టించిదన్నారు. నాలుగు ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతుబంధు డబ్బులు కూడా జమ అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిల్లాలో గల రైతు ప్రాజెక్టుల గురించి వివరించామని తెలిపారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గం కరకగూడెంలో గల పులుసువంత ప్రాజెక్టు ను పూర్తిచేసి రైతులకు సాగునీటి సమస్య తీర్చాలని కోరినట్లుగా తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం అందించాలని కోరారు. బలమైన మిత్రపక్షంగా ఉన్న తెలంగాణ జన సమితి మద్దతుతో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో రోజురోజుకు పార్టీ గ్రామాల్లో బలోపేతం అవుతుంది అని తెలిపారు. పార్టీ నిర్ణయానికి లోబడి పంచాయతీ ఎన్నికలకు సైతం సంసిద్ధవవుతున్నట్లుగా తెలిపారు. టీజేఎస్ జిల్లా నాయకులు కొమరం కాంతారావు సారధ్యంలో మండల కమిటీలు సైతం ఏజెన్సీ ప్రాంతంలో త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో తెలంగాణ జన సమితి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి కృషిని కొనియాడారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**● మండుటెండలతో అధిక వాడకం ● విద్యుత్ అధికారుల అప్రమత్తం**

**అమరావతి,మార్చి26:** మంచినీటురు, విద్యుత్ సరఫరా విషయంలో సిఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే సమస్యలు ముంచుకొస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. సదరన్ డిస్కం పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉత్తరాది గాలులతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు వాతావరణం బాగా వేడెక్కింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడాని కే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో కొన్నిచోట్ల 40 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. సూర్యుడు సెగలు కక్కుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కొద్దిరోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రత నిత్యం 38డిగ్రీలు దాటు తోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక ఏప్రిల్,మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగం టడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రత కు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యం గా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పర్యావరణ విధ్వంసం !



దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు.. తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుద్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది. ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశు భ్రత అన్నది అలవాటు కావాలి.



# ఉపాధి కూలీలకు అండ

**● పని క్షేత్రాల్లో రక్షణ చర్యలు**



**నిజామాబాద్,మార్చి26:** జిల్లాలో వేసవి నిబంధనలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామసభల్లో గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు.కూలీల సంఖ్య ను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కూలీలకు పనిరోజులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

# త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం

**మండుటెండల్లో రాజకీయ నేతలకు పరీక్ష**




**హైదరాబాద్,మార్చి26:** త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్సీ రిజర్వేష న్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్దం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసం వివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వరుస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొం దిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతు న్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూ హారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజ కీయాపార్టీలు తమా ఒదోళనా కార్య క్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు.

# బెట్టింగ్ యాప్‌లు ఎలా పనిచేస్తాయో తెలిస్తే దిమ్మతిరిగి బొమ్మ కనిపించాల్సిందే

ప్రస్తుతం మనం చూస్తున్న క్రికెట్ మ్యాచ్‌లలో, బాల్ పడగానే అనేక బెట్టింగ్ యాప్‌లలో స్కోర్లు వెంట వెంటనే అప్‌డేట్ అవుతుంటాయి. అదే సమయంలో రేట్లు కూడా క్షణాల్లో మారడం చూస్తుంటాం. కానీ ఈ మొత్తం వ్యవస్థ గురించి అనేక మందికి ఎలా జరుగుతుందనేది తెలియదు. పలువురు దీనిని స్కాం అని కొట్టిపడేయగా, మరికొంత మంది మాత్రం సాధ్యమేనని చెబుతుండటం విశేషం. అయితే బెట్టింగ్ యాప్స్‌లలో స్కోర్ ఎలా అప్‌డేట్ అవుతుదనే విషయాలను ఇక్కడ తెలుసు కుందాం .స్కోరు అప్‌డేట్ ఎలా జరుగుతుంది?బెట్టింగ్ యాప్‌లు రియల్ టైమ్ డేటా ఫీడ్‌లను ఉపయోగిస్తాయి. అంటే, మ్యాచ్ సమయంలో ప్రతి బాల్, వికెట్, రన్ అయినా కూడా ఏ విధంగా జరిగితే ఆ సమాచారాన్ని వెంటనే అందుకుంటాయి. దీని సాధించేందుకు రెండు అంశాలు కీలకంగా ఉంటాయి.ఆధికారిక స్కోరింగ్ సంస్థలు: లేదా వంటి సంస్థలు



మ్యాచ్‌ను ట్రాక్ చేస్తాయి. ఇవి మ్యాచ్ సమయంలో డేటాను ప్రాసెస్ చేసి, అధికారిక రికార్డులను అందిస్తాయి.థర్డ్-పార్టీ డేటా ప్రొవైడర్లు: లేదా 365 వంటి సంస్థలు కూడా ఈ సమాచారాన్ని పరిగణలోకి తీసుకుని, ప్రతి బాల్, రన్ లేదా వికెట్ గురించి డేటా సేకరిస్తాయి.ఈ డేటాను స్కోరర్లు డిజిటల్ సిస్టమ్‌లో నమోదు చేస్తారు. తర్వాత, ఈ సమాచారాన్ని శాటిలైట్ లేదా హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా సర్వర్లకు పంపిస్తారు. సర్వర్‌ల నుంచి ఈ డేటా 5 టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా బెట్టింగ్ యాప్‌లకు చేరుతుంది. అయితే ఇదంతా కూడా మిల్లీ సెకన్లలో జరిగి యాప్‌లలో అప్‌డేట్ అవుతుండటం విశేషం.మరి రేట్లు ఎలా క్షణాల్లో మారుతాయిప్రతి మ్యాచ్‌లో మార్కెట్ రేట్లు కూడా మారుతుంటాయి. ఉదాహరణకు, ఒక స్టార్ బ్యాట్స్‌మన్ ఔట్ అయితే, ఆ రేట్లు తక్షణమే మారిపోతాయి. ఇది ఎలా జరుగుతుందంటే, బెట్టింగ్ యాప్‌లు అందుకోసం ఆటోమేటెడ్ అల్గారిథమ్‌లను ఉపయోగిస్తాయి. ఈ అల్గారిథమ్‌లు ప్రతి బాల్, వికెట్, రన్‌లను విశ్లేషిస్తాయి. ఆటగాళ్ల పనితీరు, గత గణాంకాలు, వాతావరణం, పిచ్ కండిషన్స్ వంటి విషయాలను పరిగణలోకి తీసుకుంటాయి .బెట్టింగ్ యూజర్ల పనితీరు (ఉదాహరణకు, యూజర్ ఎటువంటి బెట్టింగ్ లైన్స్ సెలెక్ట్ చేస్తున్నాడో) ఆధారంగా కూడా రేట్లు సర్దుబాటు చేస్తాయి. మరోవైపు మెషిన్ లెర్నింగ్ ఆధారంగా ఈ అల్గారిథమ్‌లు యూజర్‌లు చేస్తున్న బెట్టింగ్ ప్యాటర్న్‌లను కూడా అనలైజ్ చేస్తాయి. సరఫరా డిమాండ్ ఆధారంగా రేట్లు సర్దుబాటు చేయడం కూడా ఈ ప్రాసెస్‌లో భాగమేనని అంటున్నారు నిపుణులు.గ్రౌండ్‌లో బెట్టింగ్ యాప్ నిర్వాహకులు ఉంటారాబెట్టింగ్ యాప్‌లు సాధారణంగా విదేశాల నుంచి నిర్వహిస్తారు. వాటిలో చైనా, మాల్టా వంటి తదితర ప్రాంతాల్లో ఉండగా, అక్కడ చట్టాలు వీటికి అనుకూలంగా ఉంటాయి. అంటే, బెట్టింగ్ యాప్ నిర్వాహకులు గేమ్ గ్రౌండ్‌లో ఉండరని చెప్పవచ్చు. అయితే, గ్రౌండ్‌లో స్కోరర్లు, మ్యాచ్ అధికారులు మాత్రం ఉంటారు. వారు ఆధికారిక డేటా కోసమే పనిచేస్తారు. వారు బెట్టింగ్ సమాచారంతో సంబంధం లేకుండా, కేవలం స్కోరింగ్ డేటాను ప్రాసెస్ చేస్తారు. అయితే కొన్ని అక్రమ బెట్టింగ్ మాఫియాలు స్థానిక ఏజెంట్లను ఉపయోగించి ఈ సమాచారాన్ని సేకరించడాన్ని కొన్ని సందర్భాల్లో ఉపయోగించే అవకాశం ఉంది. 2025లో తెలంగాణ పోలీసులు ఈ విషయంపై హెచ్చరికలు కూడా జారీ చేశారు.


## నో అయ్యర్.. నో బట్లర్ అసలు హీరో వేరే



ఐపీఎల్ 2025 సీజన్ 18వ ఎడిషన్‌లో మరో హోరాహోరీ పోరు చూసే అవకాశం లభించింది. గుజరాత్ టైటాన్స్‌పై అలవోకగా గెలిచి తీరుతుందనుకున్న పంజాబ్ కింగ్స్.. చిట్టచివరి వరకు పోరాడాల్సొచ్చింది. ఓడిపోయినా టైటాన్స్ పోరాట పటిమ శభాష్ అనిపించుకుంది.మంగళవారం రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోర్ సాధించంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ చిట్టచివరి వరకూ పోరాడింది. విజయానికి 11 పరుగుల దూరంలో నిలిచింది. 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 232 పరుగులు చేయగలిగింది.పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యార్.. శివాలెత్తి ఆడాడు. 42 బంతుల్లో తొమ్మిది భారీ సిక్సర్లు, అయిదు ఫోర్లతో 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య- 47, చివర్లో శశాంక్ సింగ్ 16 బంతుల్లో 44 పరుగులు.. ఆ జట్టు స్కోర్ బోర్డ్‌ను పరుగులు పెట్టించాయి. 243 వరకు తీసుకెళ్లగలిగాయి.చేయాల్సిన స్కోర్ కొండంత ఉన్నా లెక్క చేయలేదు గుజరాత్ టైటాన్స్. ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్ భాగస్వామ్యానికి 5.5 ఓవర్లల్లోనే 61 పరుగులు కొట్టారు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఈ దూకుడును కొనసాగించారు. జోస్ బట్లర్- 33 బంతుల్లో 54, షెర్ఫానె రూథర్‌ఫర్డ్- 28 బంతుల్లో 46 పరుగులతో పంజాబ్ కింగ్స్‌ను బెంబేలెత్తించారు.కీలక దశలో జోస్ బట్లర్ అవుట్ కావడం, ఆ తరువాత వచ్చిన బ్యాటర్లెవరూ కూడా దూకుడుగా ఆడుతున్న రూథర్‌ఫర్డ్‌కు సహకరించకపోవడం గుజరాత్ టైటాన్స్ పరాజయానికి కారణమైంది. చివరి ఓవర్ నాలుగో బంతికి రూథర్‌ఫర్డ్ మెరుపు ఇన్నింగ్‌కు తెరపడింది.గుజరాత్ బ్యాటర్లు ఇంత ధాటిగా బ్యాటింగ్ చేస్తోన్నప్పటికీ.. వాళ్లకు ముకుతాడు వేయగలిగాడు పంజాబ్ కింగ్స్ బౌలర్ విజయ్ కుమార్ వైశాఖ్. తన మూడు ఓవర్ల కోటాలో 28 పరుగులు మాత్రమే ఇవ్వగలిగాడు. 14 ఓవర్ల తరువాత బంతిని అందుకున్నాడీ కర్ణాటక బౌలర్.15, 17 ఓవర్లల్లో అతను ఇచ్చింది అయిదు చొప్పున పరుగులే. కీలకమైన 19వ ఓవర్‌లో 18 పరుగులు ఇచ్చుకున్నప్పటికీ- అప్పటికే మ్యాచ్ దాదాపుగా పంజాబ్ కింగ్స్ చేతికి వచ్చినట్టయింది. ఈ మూడు ఓవర్లల్లో గుజరాత్ బ్యాటర్లు రెండు ఫోర్లు, ఒక సిక్స్ మాత్రమే కొట్టగలిగారు.. అది కూడా అతని చివరి ఓవర్‌లో


## రూ.400లోపే అదిరిపోయే 4 ప్లాన్.. ఇక 150 రోజుల వరకూ రీఛార్జ్ భయం లేదు..

కస్టమర్ల సంఖ్య పెంచుకునేందుకు వరస రీఛార్జ్ ఆఫర్లను ప్రకటిస్తోంది ప్రభుత్వ టెలికాంసంస్థ బీఎస్ఎన్ఎల్. జియో, ఎయిర్‌టెల్, వీఐలకు ధీటుగా త్వరలోనే 5జీ నెట్‌వర్క్ ప్రారంభించబోతున్న తాజాగా కేవలం రూ.3ల కంటే తక్కువ ఖర్చుతో అదిరి పోయే ప్లాన్ తీసుకొచ్చింది. ప్రభుత్వ టెలికాం ఆపరేటర్ సరసమైన ధరలకే




రీఛార్జ్ ప్లాన్లు తీసుకొస్తూ ప్రైవేట్ టెలికాం కంపెనీలకు ఛాలెంజ్ విసురుతోంది. ఇప్పటికే 4జీ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి దేశంలోని వివిధ ప్రాంతాల్లో 60 వేలకు పైగా 4 మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. నెట్‌వర్క్‌ను దూకుడుగా అప్‌గ్రేడ్ చేస్తూ జూన్ 2025 నాటికి తన 5 సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్న అంతకుముందే చౌక ధరకే రీఛార్జ్ ఆఫర్లను ప్రకటిస్తూ కస్టమర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది.

## ఈసారి ఉద్యోగుల శాలరీ ఎంత పెరగనుందంటే



8వ వేతన సంఘం జీతాల పెంపు గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ వచ్చినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఈసారి ఉద్యోగుల జీతాలలో 19 శాతం పెరుగుదల ఉంటుందని గోల్డ్‌మన్ సాచ్స్ రిపోర్ట్ అంచనా వేసింది. ఇది ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఒక మంచి సాయంగా నిలిస్తుందని నివేదిక తెలిపింది. ఈ అంచనాలు నిజం అయితే ఉద్యోగులతో పాటు ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు.
65 లక్షలకు పైగా8వ వేతన సంఘం తాజా విశ్లేషణల ప్రకారం 2026 లేదా 2027లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతంలో రూ. 14,000 నుంచి రూ. 19,000 వరకు పెరుగుదల ఉన్నట్లు గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. ఇది ప్రస్తుతం వారి సగటు నెలవారీ జీతం కంటే 14% నుంచి 19% మధ్య పెరుగుదల ఉంటుందని తెలిపింది. ఈ పెరుగుదలతో 50 లక్షల కంటే ఎక్కువ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 65 లక్షలకు పైగా పెన్షనర్లకు లాభం చేకూరనుంది.8వ వేతన సంఘం గురించిప్రస్తుతం 8వ వేతన సంఘం బృందం ఏర్పడేందుకు 2025 ఏప్రిల్లో ప్రక్రియ మొదలవుతుంది. ఈ సంఘం 2026 లేదా 2027లో అమలుపై నిర్ణయం తీసుకోనుంది. 7వ వేతన సంఘం అమలు చేసినప్పుడు, జీతాలు, పెన్షన్ల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.02 లక్షల కోట్ల వ్యయాన్ని భరించింది. ఇప్పుడు 8వ వేతన సంఘం కోసం, మూడు విధాలుగా జీతాల పెంపు ఉంటుందని చర్చలు జరుగుతున్నాయి.

# ఎంత పని చేశావు అయ్యర్.. ధోనీ, కోహ్లీలను ఇంతలా తిట్టిస్తావా

నిజమే.. మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టు ప్రయోజనాల కోసమే ఆడాడు. ఓవైపు యువ క్రికెటర్ శశాంక్ బౌండరీలు బాదుతుండడంతో స్ట్రైక్ అతడికే ఇచ్చాడు. తను 97 పరుగుల వద్ద ఉన్నా సెంచరీ చేయాలనే ఆత్రుత కనబరచలేదు. వీలైనన్ని పరుగులు స్కోరు బోర్డు మీద చేర్చాలనే ప్రయత్నించాడు. శశాంక్ చేసిన పరుగులే పంజాబ్‌కు విజయాన్ని అందించాయి. ఎందుకంటే ఆ మ్యాచ్‌లో గుజరాత్‌పై పంజాబ్ 11 పరుగుల తేడాతోనే విజయం సాధించింది. వ్యక్తిగత రికార్డుల కోసం శ్రేయస్ ప్రయత్నించకపోవడాన్ని అందరూ ఎంతగానో ప్రశంసిస్తున్నారు. శ్రేయస్ నిస్వార్థంగా ఆడాడని



పొగుడుతున్నారు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ మహేంద్ర సింగ్ ధోనీ గతంలో చేసిన ఘటనలకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. గతంలో జరిగిన ఓ ఐపీఎల్ మ్యాచ్‌లో చివరి ఓవర్లో కోహ్లీ 96 పరుగులతో ఆడుతున్నాడు. ఆ సమయంలో మరో బ్యాటర్ మార్కస్ స్టోయినిస్ బంతిని కొట్టి రెండు పరుగులు చేయడానికి ప్రయత్నించాడు. అయితే కోహ్లీ సింగిల్ మాత్రమే చేసి స్ట్రయిక్ తీసుకున్నాడు. అప్పుడు తన సెంచరీ చేయడానికే ప్రయత్నించాడు. అలాగే మరో ఐపీఎల్ మ్యాచ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ 49 పరుగులతో ఆడుతున్నాడు. ఆ సమయంలో బౌల్ట్ వేసిన బంతిని ధోనీ ఆడాడు. బాల్ కీపర్ చేతికి వెళ్లింది. ఆ సమయంలో నాన్ స్ట్రైక్‌లో ఉన్న రాయుడు పరిగెత్తుకుంటూ వచ్చేశాడు. ధోనీ మాత్రం క్రీజ్ దాటలేదు. దీంతో ఆ మ్యాచ్‌లో రాయుడు రనౌట్ అయిపోయాడు. ఆ రెండు వీడియోలను అభిమానులు తాజాగా షేర్ చేస్తూ.. వీళ్లను చూసి శ్రేయస్ అయ్యర్ చేస్తున్నారు.

## టాస్ గెలిచిన కోల్‌కతా.. ఫస్ట్ బ్యాటింగ్ ఎవరిదంటే




ఐపీఎల్‌లో మరో ఆసక్తికర మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. తమ తమ తొలి మ్యాచ్‌ల్లో ఓడిపోయిన రెండు జట్లు గెలుపు రుచి కోసం తహతహలాడుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో అండర్ డాగ్స్‌గా బరిలోకి దిగుతున్న రాజస్తాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ మరికాసేపట్లో ప్రారంభం కాబోతోంది. గౌహతిలో ఈ మ్యాచ్ జరగబోతోంది. సంజూ శాంసన్ పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడంతో రియాన్ పరాగ్ రాజస్తాన్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. సీనియర్ ఆటగాడు అజింక్య రహానే కోల్‌కతాకు కెప్టెన్సీ చేస్తున్నాడు. తాజా మ్యాచ్‌లో టాస్ గెలిచిన కేకేఆర్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో రాజస్తాన్ మొదటి బ్యాటింగ్ చేయబోతోంది.తుది జట్లు:రాజస్తాన్ రాయల్స్: సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, నితీష్ రాణా, ధ్రువ్ జురెల్, షిమ్రన్ హిట్‌మేయర్, శుభమ్ దూబె, జోఫ్రా ఆర్చర్, తీక్షణ, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మకోల్‌కతా నైట్ రైడర్స్: డికాక్, మొయిన్ అలీ, అజింక్య రహానే, వెంకటేష్ అయ్యర్, రఘువంశీ, రింకూ సింగ్, ఆండ్రూ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, జాన్సన్, వైభవ్ అరోరా

## స్టార్టప్ ర్యాంకింగ్‌లో ఇండియా ఎక్కడ..దేశంలో ఈ నగరమే టాప్

ప్రపంచ స్టార్టప్ ఎకోసిస్టమ్ గురించి తాజాగా స్టార్టప్ డేటాబేస్ సంస్థ ట్రాక్స్‌న్ ఓ నివేదికను ప్రకటించింది. ఈ నివేదికలో అమెరికా, యూకేల తర్వాత భారత్ మూడో స్థానంలో నిలిచింది. 2025 మొదటి త్రైమాసికంలో భారతదేశం 2.5 బిలియన్ డాలర్ల నిధులను (రూ.2, 14,15,17, 50,000) సమకూర్చుకుంది. ఈ క్రమం




లోనే తన వృద్ధిని పెంచుకుని మూడో ప్లేస్ చేరుకుంది. ఇదే సమయంలో దేశంలో పలు కీలక మార్పులు కూడా వచ్చాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు.ఇదే టాప్ సిటీదేశంలోని ఇతర నగరాలను అధిగమించి ఈ త్రైమాసికంలో సమీకరించిన నిధుల పరంగా ఢిల్లీ మొదటి స్థానం సాధించింది. బెంగళూరు, ఒప్పందాల పరంగా అధికంగా నమోదయినా, ఢిల్లీ మాత్రం (ప్రారంభ ప్రజాస్వామ్య ఇష్యూలు) ద్వారా అధిక నిధులను సమీకరించింది.

## భారీ నష్టాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు



గత వారం వరుసగా ఆరు రోజుల పాటు భారీ ఎత్తున పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాల బాటన పయనించాయి. నిన్న నిఫ్టీ 10 పాయింట్లు, సెన్సెక్స్ 32 పాయింట్ల లాభంతో గట్టెక్కగా, ఇవాళ బుల్ దెబ్బకు బేర్ మాన్నాయి. ఇవాళ నిఫ్టీ 181 పాయింట్లు కోల్పోగా, పోయింది.

## వెబ్‌సిరీస్‌లో అనుష్క భర్త.. అచ్చం కోహ్లీని పోలి ఉన్న ఈ నటుడిని చూడండి..



సాధారణంగా మనిషిని పోలిన మనుషులు ఈ భూమి మీద ఏడుగురు ఉంటారని అంటుంటారు. సామాన్యుల సంగతి పక్కన పెడితే.. సెలబ్రిటీలను పోలిన సాధారణ వ్యక్తులు అప్పుడప్పుడు అందర్నీ ఆశ్చర్య పరుస్తుంటారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పోలిన ఓ వ్యక్తి అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ సమయంలో అక్కడకు వచ్చాడు. టీమిండియా జెర్సీలో అక్కడకు వచ్చి సందడి చేశాడు. అలాగే కోహ్లీని పోలీ ఉండే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కార్తీక్ శర్మ కూడా పాపులారిటీ సంపాదించుకున్నాడు. కోహ్లీని పోలిన వ్యక్తులు భారత్‌లోనే కాదు.. విదేశాల్లో కూడా ఉన్నారు తుర్కియేకు చెందిన నటుడు కావిట్ సెటెన్ గునెర్ అచ్చం కోహ్లీని పోలి ఉన్నాడు.

## ఐపీఎల్ లో 12 ఏళ్లుగా ఇది 'గేల్ మార్క్'.. దీనిని బద్దలు కొట్టేవారున్నారా



గత సీజన్ లో జట్టుపరంగా 287 పరుగుల అత్యధిక స్కోరు.. దీనిని ఈ ఏడాది తొలి మ్యాచ్ లోనే బద్దలు కొట్టినంత పని చేసింది సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు. కానీ, రెండు పరుగుల దూరంలో ఆగిపోయింది. ఇదే కాదు.. ఈ ఏడాది సన్ రైజర్స్ 300 పరుగులు సాధిస్తుందనే అందరూ భావిస్తున్నారు. అయితే, జట్టుగా సన్ రైజర్స్ రికార్డు ఓకే.. మరి ఐపీఎల్ లో వ్యక్తిగత అత్యధిక స్కోరు ఎవరిదో తెలుసా?బహుశా ఎప్పుడో 12 ఏళ్ల కిందట నమోదైంది కాబట్టి అందరూ మర్చిపోయి ఉంటారు.. ఆ ఆటగాడు ఐదారేళ్లుగా ఐపీఎల్ ఆడడం లేదు కాబట్టి ఎవరూ పట్టించుకుని ఉండరు. కానీ, అతడి రికార్డు మాత్రం ఇప్పటికీ ఎవరికీ సాధ్యం కాదని మాత్రం చెబుతున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే రికార్డుల జాతర. అలాంటి లీగ్ లో బ్రేక్ చేసేందుకు అవకాశం లేని రికార్డులు కొన్ని ఉన్నాయి. వాటిలో వెస్టిండీస్ విధ్వంసక వీరుడు క్రిస్ గేల్ నమోదు చేసిన 175 నాటౌట్ రికార్డు.2013లో పుణె వారియర్స్ అని ఒక జట్టు ఉండేది. వాస్తవానికి ఇది చెన్నై సూపర్ కింగ్స్. కొన్నికారణాల వల్ల నిషేధం పడడంతో రెండేళ్లు పుణె పేరిట ఆడింది. 2013లో ఇలానే బరిలో దిగి గేల్ చేతిలో బలైంది. అన్నట్లు పుణె జట్టుకూ మహేంద్ర సింగ్ ధోనీనే కెప్టెన్.2013 సీజన్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలో దిగిన క్రిస్ గేల్ (175 నాటౌట్) తుపాను ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 13 ఫోర్లు, 17 సిక్సర్లు ఉన్నాయి. స్ట్రయిక్ రేట్ 265.15. కాగా, గేల్ రికార్డు 12 ఏళ్లయినా బద్దలవుతుందని చెప్పలేకున్నారు. అప్పటినుంచి కొన్ని పదుల సెంచరీలు నమోదైనా గేల్ ను మాత్రం అందుకోలేకపోయారు.అయితే, ఈ సీజన్ లోనూ గేల్ రికార్డు భద్రమే అని అనిపిస్తుంది. కారణం.. అప్పటికీ, ఇప్పటికీ వికెట్లు, బ్యాటింగ్ తీరు మారడమే. కానీ, ఇన్నింగ్స్ ఆసాంతం ఆడే వారు తక్కువ. అభిషేక్ శర్మ వంటి కుర్రాళ్లే కాదు రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నా మహా అయితే 150 కొట్టగలరేమో? కానీ, 175 వరకు రావడం అంటే కష్టమే..? అలాగని అసాధ్యం అని చెప్పలేం.

## క్రికెట్ పేరు మార్చేయండి.. ఐపీఎల్‌పై రబాడ సంచలన వ్యాఖ్యలు



క్రికెట్ అంటే బ్యాట్‌కు బంతికి మధ్య సమతూకం ఉండాల్సిందే. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్.. రెండూ పోటాపోటాగా సాగితేనే చూసే ఆడియెన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్ అందుతుంది. కానీ టీ20 ఫార్మాట్ వచ్చినప్పటి నుంచి వైట్ బాల్ క్రికెట్ బ్యాట్స్‌మెన్ గేమ్‌గా మారిపోయింది. ఐపీఎల్‌లో కూడా చాలా పిచ్‌లను బ్యాటింగ్ ఫ్రెండ్లీగా తయారు చేస్తుండటంతో 250 ప్లస్ స్కోర్లు కూడా ఈజీగా నమోదవుతున్నాయి. ఈ విషయంపై గుజరాత్ టైటాన్స్ పేసర్ కగిసో రబాడ తాజాగా రియాక్ట్ అయ్యాడు. అసలు దీన్ని క్రికెట్ అంటారా.. అంటూ అతడు ఐపీఎల్ నిర్వాహకులపై సీరియస్ అయ్యాడు. అతడు ఇంకా ఏమన్నాడంటే..సమతూకం తప్పనిసరిఈ ఐపీఎల్ ఎడిషన్‌లో పిచ్‌లు చాలా ఫ్లాట్‌గా మారిపోతున్నాయని వాపోయాడు రబాడ. ప్రతి మ్యాచ్‌లో ఇదే పరిస్థితిని చూస్తున్నామని తెలిపాడు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

# గోపీచంద్ ఆఫర్ రిజెక్ట్ చేసిన బాలయ్య



తెలుగు దర్శకులు హిందీ సినిమాలను డైరెక్ట్ చేయడం కొత్తేమీ కాదు. అయితే ఈ తరంలో చాలామంది యువ దర్శకులు తెలుగులో తాము డైరెక్ట్ చేసిన చిత్రాలనే హిందీలోనూ రీమేక్ చేస్తున్నారు. కానీ సందీప్ రెడ్డి వంగా సంకల్ప్ రెడ్డి క్రిష్ వంటి వారు డైరెక్ట్ హిందీ చిత్రాలను తీసిన దాఖలాలు ఉన్నాయి. ఇప్పటికే టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న గోపీచంద్ మలినే మొదటిసారి బాలీవుడ్ బాట పట్టాడు. సన్నీ డియోల్ హీరోగా అతను తెరకెక్కించిన 'జాట్' మూవీ ఏప్రిల్ 10న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఇది గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేసిన తెలుగు సినిమాకు రీ-మేక్ అనే వార్తలు ఆ మధ్య వచ్చాయి కానీ అలాంటిదేమీ లేదని, ఇది డైరెక్ట్ హిందీ మూవీ అని మేకర్స్ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే ఇప్పటికే బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని తెరకెక్కించిన గోపీచంద్ మలినేని... బాలకృష్ణను 'జాట్' తెలుగు వర్షన్ లో నటించాల్సింది కోరారట. బాలకృష్ణ అంగీకరిస్తే... హిందీలో సన్నీ డియోల్ తోనూ, తెలుగులో బాలకృష్ణ తోనూ ఆ పాత్ర చేయించాలనుకున్నాడట. అయితే ఇప్పటికే 'అఖండ - 2' చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన బాలకృష్ణ గోపీచంద్ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. గోపీచంద్ ప్రపోజల్ నచ్చి 'జాట్' ను నిర్మిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ప్రొడ్యూసర్స్ తమ వైపు నుండి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. కానీ ఎప్పుడైతే బాలకృష్ణ నో చెప్పారో అప్పుడే... ఈ సినిమాను హిందీలో మాత్రమే తీసి తెలుగులో డబ్ చేయాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చేశారు. ఆ రకంగా ఏప్రిల్ 10న 'జాట్' సినిమాను హిందీతో పాటు తెలుగు, ఇతర ప్రధాన భాషల్లో డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. అయితే... 'జాట్' మూవీ ట్రైలర్ ను చూసిన నెటిజన్స్... ఇదేదో బాలకృష్ణ సినిమాలోని కోర్ పాయింట్ ను తీసుకుని తెరకెక్కించినట్టుందని కామెంట్ చేస్తున్నారు.

# కనులే చెబితే, మనసే వినదా అంటున్న చాందినీ చౌదరి




విక్రాంత్ చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. ఈ మూవీని మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు షేక్ దావూద్ జి స్క్రీన్ ప్లే అందించారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే థియేటర్లలో సందడి చేయబోతోంది. తాజాగా ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ ను మేకర్స్ ప్రారంభించారు. అందులో భాగంగా బుధవారం 'నాలో ఏదో...' అనే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు శ్రీజో సాహిత్యం సమకూర్చారు. దీనిని దినకర్ కల్వల, అదితి భావరాజు పాడారు. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా విడుదల చేసిన 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీ టీజర్ కు మంచి స్పందన లభించిందని, ఈ పాటకు కూడా శ్రోతలను ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందని శ్రీధర్ రెడ్డి చెబుతున్నారు.

# మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ వచ్చేసింది



సంగీత్ శోభన్ నార్నే నితిన్ రామ్ నితిన్ హీరోలుగా నటించిన 'మ్యాడ్ స్క్వేర్' మూవీ ట్రైలర్ కాస్తంత దోబూచులాట తర్వాత ఎట్టకేలకు బుధవారం విడుదలైంది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్ ను రిలీజ్ చేశారు. టీజర్ తో పోల్చితే... ఆ స్థాయిలో పంచ్ డైలాగ్స్ లేకపోయినా... ఈ ట్రైలర్ నూ ఫన్ జనరేట్ అయ్యేలా మేకర్స్ రూపొందించారు. ముందు నుండి నిర్మాత నాగవంశీ చెబుతున్నట్టుగానే ఈ సినిమాలో కథేమీ పెద్దగా ఉన్నట్టు అనిపించడం లేదు. అయితే ఏదో ఓ అంశాన్ని మాత్రం హైడ్ చేసినట్టు ఈ ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. మ్యాడ్ స్క్వేర్ మూవీకి భీమ్స్ సిసిరోలియో స్వరాలు అందిస్తే... తమన్ నేపథ్య సంగీతం సమకూర్చాడు. విడుదలైన కొద్ది సమయంలోనే 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. ఈ చిత్రం మార్చి 28న జనం ముందుకు వస్తోంది.

# శంకర్ వరప్రసాద్ గా మెగాస్టార్




మెగాస్టార్ చిరంజీవి యువ దర్శకుడు అనిల్ రావిపూడి సినిమాకు సంబంధించిన అప్ డేట్ ఒకటి వచ్చింది. స్వయంగా ఆ సినిమా దర్శకుడు అనిల్ రావిపూడి విప్పీ విప్పనట్టుగా, చెప్పీ చెప్పనట్టుగా ఓ అప్ డేట్ ను ఎక్స్ వేదికగా వెల్లడించాడు. చిరంజీవితో తాను తెరకెక్కించబోతున్న సినిమాలోని 'శంకర్ వర ప్రసాద్' పాత్రను చిరంజీవిగారికి పరిచయం చేశానని, ఆయన దానిని ఎంతో ప్రేమిస్తూ ఎంజాయ్ చేశారని అనిల్ పేర్కొన్నాడు. ఇంకెందుకు లేటు... వెంటనే సెట్స్ కి వెళ్ళిపోదాం అని చిరంజీవి సలహా ఇచ్చినట్టుగా అనిల్ తెలిపాడు. నిజానికి చిరంజీవి అసలు పేరు శివశంకర వర ప్రసాద్. అయితే ఇంట్లో వాళ్ళు ముద్దుగా ఆయన్ని శంకరం బాబు అనిపిలుస్తుంటారు. సో... ఓ రకంగా చిరంజీవి ఒరిజినల్ పేరునే ఇందులోని ఆయన పాత్రకు అనిల్ రావిపూడి పెట్టేశాడన్న మాట! ఈ సినిమా ఉగాది రోజున పూజా కార్యక్రమాలను జరుపుకోబోతోందని ఇప్పటికే వార్తలు ఫిల్మ్ నగర్ లో హల్చల్ చేస్తున్నాయి. జూన్ నుండి రెగ్యులర్ షూటింగ్ ను ప్రారంభించి, అక్టోబర్, నవంబర్ మాసాలకు గుమ్మడికాయ కొట్టేస్తారు. డిసెంబర్ లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కంప్లీట్ చేసి, సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అదే విషయాన్ని అనిల్ రావిపూడి సైతం ఈ ఎక్స్ పోస్ట్ లో తెలిపాడు. 'చిరు' నవ్వుల పండగ బొమ్మకు శ్రీకారం అని పేర్కొన్నాడు. ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ వే లో సాగే ఈ సినిమాను సంక్రాంతి పండగకు రిలీజ్ చేయబోతున్నామని చెప్పకనే చెప్పాడు అనిల్.రచయితగా పలు సక్సెస్ మూవీస్ చేసిన అనిల్ రావిపూడి 'పటాస్' చిత్రంతో దర్శకుడిగా మెగా ఫోన్ చేతిలోకి తీసుకున్నాడు.

# రౌడీ హీరో తగ్గాడా...



రౌడీ హీరో విజయ్ దేవరకొండ దూరం నుండి చూసిన వాళ్ళకు అతనిలో యాటిట్యూడ్ కనిపిస్తుంది. కానీ దగ్గరకు వెళితే అతని మంచి మనసు తెలుస్తుంది. ప్రత్యక్షంగానే కాదు పరోక్షంగానూ విజయ్ దేవరకొండ ఎంతోమందికి చేతనైన సాయం చేస్తుంటాడు. అయితే... 'అర్జున్ రెడ్డి' సినిమా టైమ్ లో ఆ పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసి... అదే యాటిట్యూడ్ ను టీవీ ఛానెల్స్ ఇంటర్వ్యూలలో, ప్రెస్ మీట్స్ లో, పబ్లిక్ ఫంక్షన్స్ లో చూపించే సరికీ... అతనిపై కొందరికి ఓ రకమైన నెగెటివ్ ఒపీయన్ ఏర్పడిపోయింది. దానిని చెరిపేసే ప్రయత్నం విజయ్ దేవరకొండ ఎప్పుడూ ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదు. గెలుపు ఓటమితో సంబంధం లేకుండా నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుంటూ వెళ్ళిపోతున్నాడు.'లైగర్' ఘోర పరాజయం తర్వాత వచ్చిన 'ఖుషీ' 'ఫ్యామిలీ స్టార్' నిజానికి అంత బ్యాడ్ మూవీస్ ఏమీ కాదు. కానీ జనాలు వాటిని తిరస్కరించారు. 'ఫ్యామిలీ స్టార్' విడుదల కాగానే దిల్ రాజు లాంటి సీనియర్ నిర్మాత సైతం... 'విజయ్ దేవరకొండ మీద ఇంత నెగెటివిటీ ఉంద'ని తనకు తెలియదని ఆశ్చర్యపోయాడు. అయితే... మంచి మనసున్న విజయ్ దేవరకొండతో సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసే నిర్మాతలూ లేకపోలేదు. అందుకే దిల్ రాజు మరోసారి అతనితో మూవీ చేయబోతున్నట్టు ప్రకటించాడు.'లైగర్' పరాజయం తర్వాత పూరి జగన్నాథ్ ను బయ్యర్లు ఉక్కిరి బిక్కిరి చేయడంతో... తన వంతు సాయంగా విజయ్ దేవరకొండ కొంత రెమ్యూనరేషన్ ను వాపస్ చేశాడు. 'లైగర్' తర్వాత మళ్ళీ ఇంతకాలానికి ఇప్పుడు విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' (%ఖఱఅస్త్రసశీఎ%) ను పాన్ ఇండియా మూవీగా చేస్తున్నాడు. దీనిని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఇటీవల నాగవంశీ... ఈ సినిమాకు సంబంధించి విజయ్ తో జరిగిన అగ్రిమెంట్ గురించి చెప్పాడు. 'లైగర్' అప్పుడు రెమ్యూనరేషన్ కొంత తిరిగి ఇచ్చిన విజయ్... ఇప్పుడు 'కింగ్ డమ్'కు జస్ట్ టోకెన్ అమౌంట్ మాత్రమే అడ్వాన్స్ గా తీసుకున్నాడట. సినిమాను అనుకున్న విధంగా భారీగా తీయడానికి అతని నిర్ణయం ఉపయోగపడిందని నాగవంశీ చెప్పాడు. సినిమా విడుదలై, బడ్జెట్ పరంగా బ్రేకీవెన్ అయిన తర్వాత వచ్చే లాభాల నుండి తెలిపాడు.

# రూ. 50 కోట్ల పండగ




చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయాన్ని నమోదు చేసుకుంది 'కోర్ట్' మూవీ. ఇవాళ నంబర్ ఆఫ్ స్క్రీన్స్ లో సినిమాలను ప్రదర్శిస్తున్న నేపథ్యంలో యాభై, వంద రోజుల రన్ అనేది అసాధ్యమైపోయింది. భారీ బడ్జెట్ సినిమాలను సైతం ఓటీటీలో స్ట్రీమింగ్ మొదలు కాగానే థియేటర్లలో ఎత్తివేస్తున్నారు. ఈ ట్రెండ్ కు తగ్గట్టుగా 'కోర్ట్' మూవీ టీమ్ ఓ సరికొత్త సంప్రదాయానికి తెర లేపింది. ఈ సినిమా విడుదలైన పది రోజుల్లో వరల్డ్ వైడ్ రూ. 50 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఈ సందర్భంగా 'కోర్ట్' మూవీ మేకర్స్ సక్సెస్ సెలబ్రేషన్ ను నిర్వహించి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు జ్ఞాపికలను అందించారు. నేచురల్ స్టార్ నాని చిత్ర యూనిట్ కి షీల్డ్స్ బహుకరించి యూనిట్ ను అభినందించారు.

## ప్రణతి బర్త్ డే.. ముద్దు పేరుతో ఎన్టీఆర్ ఎమోషనల్ పోస్ట్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ గతేడాది దేవర మూవీతో సంచలన విజయం తన ఖాతాలో వేసుకున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ. 500 కోట్ల వరకు వసూల్లు రాబట్టింది. జూనియర్ ఎన్టీఆర్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్, బిగ్గెస్ట్ హిట్ గా ఈ మూవీ నిలిచింది. దీనికి కొనసాగింపుగా దేవర్ పార్ట్-2పై దృష్టి పెట్టారు కొరటాల శివ. ఈ మూవీ ఈ ఏడాదే సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం.అయితే ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తన సతీమణి ప్రణతితో కలిసి జపాన్ లో ఎంజాయ్ చేస్తున్నారు.జపాన్ లో ఆయన దేవర్ ప్రొమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా జపాన్ వెర్షన్ మార్చి 28న అక్కడ భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. దీంతో తారక్ జపాన్ లో మూడు రోజులుగా ప్రమోషన్స్ చేస్తూ బిజీగా ఉన్నారు.ఇక ఆయన సతీమణి ప్రణతి పుట్టిన రోజు మార్చి 25 మంగళవారం జరిగింది. దీంతో ప్రణతి బర్త్ డేను ఎన్టీఆర్ దగ్గరుండి గ్రాండ్ గా సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకకు సంబంధించిన ఓ ఓ క్యూట్ ఫొటోను ఎన్టీఆర్.. తన ఇన్ స్టాలో షేర్ చేశారు. హ్యాపీ బర్త్ డే అమ్ము అంటూ రాసుకొచ్చారు.

# ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్.. భార్య ఆరోగ్యం గురించి సోనూసూద్ ట్వీట్



ప్రముఖ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ భార్య సోనాలి సూద్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రస్తుతం నాగ్‌పూర్ లోని ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా వేదికగా తన భార్య ఆరోగ్యం గురించి సోనూసూద్ స్పందించారు. ఈ మేరకు ఆ పోస్టులో.. తన భార్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం తన భార్య, మరో ఇద్దరు కుటుంబ సభ్యులు కోలుకుంటున్నట్లు తెలిపారు. మీ ప్రేమకు కృతజ్ఞుడిని అని రాసుకొచ్చారు.ఆరో ఏట నుంచే ఆ జబ్బుతో బాధపడుతున్నా.. సీక్రెట్ రివీల్ చేసిన సీనియర్ హీరోయిన్ ఆరో ఏట నుంచే ఆ జబ్బుతో బాధపడుతున్నా.. సీక్రెట్ రివీల్ చేసిన సీనియర్ హీరోయిన్కాగా మహారాష్ట్రలోని ముంబై - నాగ్‌పూర్ సమృద్ధి హైవేపై సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కోల్‌కతా నుంచి వచ్చిన సోనాలీని ఆమె సోదరి సునీత, మేనల్లుడు సిద్దార్థ్ నాగ్‌పుర్ విమానాశ్రయం నుంచి తీసుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న కారు ఓ ట్రక్కును ఓవర్ టేక్ చేయబోయి వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సోనాలి, ఆమె సోదరి కుమారుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమె సోదరి మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వీరికి నాగ్‌పూ ర్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో వారి కారు పూర్తిగా దెబ్బతిన్నట్టు పోలీసులు వెల్లడించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861